
www.prajajwalanews.com

# ప్రజాజ్వాల
తెలుగు దినపత్రిక

శుక్రవారం | 25-4-2025 | సంపుటి: 14 | సంచిక: 343 | పేజీలు : 8 | వెల : 4/- | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

RNI No.APTEL 2010/33408
ప్రజాజ్వాల తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును
చీఫ్ ఎడిటర్ మాదగారి సుగ్రీవుడు, 9441284503

## పహల్గాం ఉగ్రదాడి.. హైదరాబాద్‌లో హైఅలర్ట్



## నేడు కశ్మీర్‌కు రాహుల్



## ఆ దిశగానే భారత్ సమ్మిట్: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క






## కశ్మీర్‌లో ఎన్‌కౌంటర్.. జవాను వీరమరణం

జమ్ము: జమ్ము కశ్మీర్‌లోని ఉధంపూర్‌లో గురువారం చోటు చేసుకున్న ఎన్‌కౌంటర్‌లో ఆర్మీ ప్రత్యేక విభాగం జవాను ఒకరు అసువులు బాశారు. ఉగ్రవాదుల కదలికలపై విశ్వసనీయ సమాచారం అందుకున్న బలగాలు డుడు-బసంత్‌గఢ్ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టాయి. ఈ సందర్భంగా తారసపడిన ఉగ్రమూకలు బలగాలపైకి అకస్మాత్తుగా కాల్పులకు దిగాయి. ఘటనలో హవల్దార్ ఝుంటు అలీ షేక్ నేలకొరిగారు. అనంతరం కూడా ఎదురు కాల్పులు కొనసాగాయి. ఈ సందర్భంగా బలగాలు నలుగురు అనుమానితులను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నాయి. కాగా, గత 24 గంటల్లో చోటుచేసుకున్న మూడో ఎన్‌కౌంటర్ ఇది. బుధవారం బారాముల్లాలోని ఉడి నాలా వద్ద జరిగిన భీకర ఎదురుకాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదుల హతమవ్వడం తెల్సిందే.

# ముష్కర మూకలను మట్టిలో కలిపేస్తాం: ప్రధాని మోదీ

ఉగ్రవాదులను, వారికి మద్దతిస్తున్న వారిని కలలో కూడా ఊహించలేని విధంగా శిక్షిస్తాం

ఎక్కడ దాక్కున్నా సరే వెతికి మరీ పట్టుకొస్తాం

ఉగ్రవాద శేషాన్ని అంతం చేసే సమయం వచ్చింది

ప్రధాని మోదీ హెచ్చరిక



మధుబని: పహల్గాంలో పర్యాటకులను పొట్టనపెట్టుకున్న ఉగ్రవాదులు భూమండలంలో ఎక్కడ దాక్కున్నా సరే వెతికి మరీ పట్టుకొని శిక్షిస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తేల్చిచెప్పారు. ఉగ్రవాదులకు, వారికి మద్దతిస్తున్న దుష్ట శక్తులకు తగిన శిక్ష విధించక తప్పదని హెచ్చరించారు. గురువారం బిహార్‌లోని మధుబనిలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవంలో ప్రధానమంత్రి పాల్గొన్నారు. రూ.13,500 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించారు. మరికొన్నింటికి శంకుస్థాపన చేశారు. అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్, నమో భారత్ ర్యాపిడ్ రైలుతోపాటు మరికొన్ని రైళ్లను ప్రారంభించారు. జాతీయ పంచాయత్ అవార్డులు ప్రదానం చేశారు. పహల్గాం మృతులకు సంతాప సూచకంగా బహిరంగ సభలో తొలుత

(మిగతా 2వ పేజీలో)



## అందుకే మేడిగడ్డ బరాజ్ కుంగింది

సికెంట్ పైల్స్ నిర్మాణంలో లోపంతోనే బుంగలు ఏర్పడి బరాజ్ కుంగింది

మరెన్నో బుంగలు ఏర్పడి ఉండొచ్చు.. మళ్లీ ఇలాంటి ఘటనలు జరగొచ్చు

సైట్ పరిశోధనలు, డిజైన్లు, నిర్మాణం, పర్యవేక్షణ అంతా లోపభూయిష్టం

అన్నారం, సుందిళ్ల బరాజ్‌లలో సైతం ఇదే తరహాలో లోపాలు

3 బరాజ్‌లపై అధ్యయనం చేయాలి.. ఎన్డీఎస్‌ఏ తుది నివేదికలో స్పష్టీకరణ


హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బరాజ్ నిర్మాణంలో నాణ్యత పర్యవేక్షణ కొరవడటంతోనే 7వ బ్లాక్ కుంగిపోయిందని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్‌ఏ) నిపుణుల కమిటీ తేల్చింది. బరాజ్ పునాదుల(ర్యాఫ్ట్) కింద సికెంట్ పైల్స్‌ను నీళ్లను నిలువరించేలా నిర్మించడంలో విఫలమైనట్టు నిర్ధారించింది. దీంతో ఇసుక భారీగా కొట్టుకుపోయి పునాదుల కింద పెద్దపరిమాణంలో బుంగలు ఏర్పడ్డాయని నిర్ధారించింది. బరాజ్‌కి ఎగువన 20%-%21 పియర్ల మధ్య ఏర్పడిన భారీ గుంత, 17వ పియర్‌కి దిగువన ఏర్పడిన గుంతలే దీనికి సంకేతమని స్పష్టం చేసింది. సికెంట్ పైల్స్(కటాఫ్ వాల్స్) విఫలం కావడంతోనే మేడిగడ్డ బరాజ్ కుంగిందని పేర్కొంది. బరాజ్‌లో ఇలాంటి బుంగలు మరిన్ని ఉండటానికి ఆస్కారముందని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు మళ్లీ జరగవచ్చని హెచ్చరించింది. అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల సికెంట్ పైల్స్ నిర్మాణంలో సైతం ఇదే తరహా వైఫల్యాలున్నట్టు గుర్తించింది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల వైఫల్యాలపై సుదీర్ఘ అధ్యయనం అనంతరం కమిటీ రూపొందించిన తుది నివేదికలో ఈ విషయాన్ని స్పష్టం చేసింది. మేడిగడ్డ బరాజ్ డిజైన్లు, నిర్మాణాన్ని పరీక్షించాక ఎన్నో లోపాలను గుర్తించినట్టు కమిటీ తెలిపింది. నిర్మాణానికి ముందు నిర్వహించిన సైట్ పరిశోధనలు, మోడల్ స్టడీస్, హైడ్రాలిక్, స్ట్రక్చరల్ అండ్ జియోటెక్నికల్ డిజైన్, నిర్మాణం, నాణ్యత పర్యవేక్షణ, నిర్వహణ, పర్యవేక్షణతోపాటు బరాజ్ రక్షణకి

(మిగతా 2వ పేజీలో)



## రాష్ట్రపతితో అమిత్ షా, జై శంకర్ కీలక భేటీ

న్యూఢిల్లీ: కశ్మీర్‌లో అమాయక పర్యాటకులపై ఉగ్రవాదుల మెరుపుదాడి నేపథ్యంలో క్షీణించిన భారత్, పాక్ సత్సంబంధాలు, జమ్మూకశ్మీర్‌లో తాజా పరిస్థితి తదితరాలపై తాజా వివరాలు అందించేందుకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా, విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌లు గురువారం ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో భేటీ అయ్యారు. సింధూ నదీజలాల ఒప్పందాన్ని భారత్ పక్కనబెట్టడం, సిమ్లా ఒప్పందం నుంచి పాకిస్తాన్ వైదొలగడంతో మారిన పరిణామాలపై రాష్ట్రపతి ముర్ముతో మంత్రులిద్దరూ మాట్లాడారు. రాష్ట్రపతితో అమిత్ షా, జైశంకర్ భేటీ ఫొటోను రాష్ట్రపతి భవన్ కార్యాలయం తన సామాజిక మాధ్యమ 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేసింది. నేతలిద్దరూ రాష్ట్రపతికి ఉగ్రదాడి సంబంధ అంశాలు, తదనంతర పరిణామాలను వివరించినట్లు తెలుస్తోంది.




## పంజాగుట్ట కేసులో మాజీ ఎమ్మెల్యే షకీల్ అరెస్ట్

# ప్రపంచానికి మోడల్‌గా తెలంగాణను చూపుతాం

'భారత్ సమ్మిట్%-%2025' నిర్వహణపై మీడియాతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

రాష్ట్రాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించిసదస్సులో ప్రత్యేకంగా వివరిస్తామని వెల్లడి

మంత్రి ఉత్తమ్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ తదితరులతో కలిసి ఏర్పాట్లపై సమీక్ష



హైదరాబాద్: తెలంగాణను ప్రపంచానికి ఒక మోడల్‌గా చూపేందుకు రెండు రోజుల భారత్ సమ్మిట్%-%2025 అంతర్జాతీయ సదస్సును రాష్ట్ర ప్రభుత్వం ఓ గొప్ప కార్యక్రమంగా నిర్వహించనుందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా శుక్ర, శనివారాల్లో సదస్సును నిర్వహించనున్న నేపథ్యంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి భట్టి గురువారం మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ మూల సిద్ధాంతాలైన అహింస, సత్యం, న్యాయం, ప్రజాస్వామ్యం వంటి అంశాలపై చర్చించేందుకు సుమారు 100 దేశాలకు చెందిన ప్రభుత్వాధినేతలు, ఎంపీలు, జాతీయ పార్టీల నాయకులు, కార్పొరేట్ దిగ్గజాలు, థింక్ ట్యాంకర్స్ మొత్తంగా 450 మంది ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. అమెరికా, రష్యాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగుతున్న వేళ భారత్ ఎటువైపు మొగ్గు చూపకుండా అలీన విధానాన్ని ఎంచుకొని ముందుకెళ్లిందని భట్టి గుర్తుచేశారు. దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీగా కాంగ్రెస్ నిలబడిందని.. అలీన విధానాన్ని నాటి కాంగ్రెస్ ప్రభుత్వాలు ముందుకు తీసుకువెళ్లాయని చెప్పారు. రాహుల్ గాంధీ ఆలోచన మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ దేశాల ప్రతినిధులను వివిధ అంశాలపై చర్చించేందుకు ఆహ్వానించిందని వివరించారు. ఈ సమావేశాల్లో రాష్ట్ర అభివృద్ధి, వనరులు, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించేందుకు ప్రత్యేక స్లాట్ కేటాయించామని తెలిపారు. ప్రపంచ పటంలో హైదరాబాద్‌ను నిలిపేందుకు ఈ సదస్సు ఉపయోగపడుతుందన్నారు. మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ సదస్సుకు ప్రపంచ దేశాల నుంచి ప్రతినిధులు రానుండటం తెలంగాణకు గర్వకారణమన్నారు. ఈ సదస్సు ద్వారా తెలంగాణ అభివృద్ధిని,

(మిగతా 2వ పేజీలో)



# 'భూదాన్'పై సీబీఐ విచారణ!

భూకబ్జా, అక్రమాలపై దర్యాప్తునకు సన్నద్ధత తెలియజేయాలని హైకోర్టు ఆదేశం

ఆరోపణలున్న వారంతా కీలక బాధ్యతల్లోని ఉన్నతాధికారులే..

అందుకే నాగారంలోని ఆ సర్వే నంబర్లను నిషేధిత జాబితాలో పెడుతున్నాం

తదుపరి ఆదేశాలిచ్చే వరకు ఆ భూములను బదిలీ చేయొద్దు

ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నాం

పిటిషన్ ఉపసంహరణకు రిజిస్ట్రీ అంగీకరించొద్దు

ఉన్నత న్యాయస్థానం కీలక ఆదేశాలు

విచారణ జూన్ 12కు వాయిదా

హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా భూదాన్ భూముల కబ్జా, అక్రమాలపై దర్యాప్తు చేసి నిజాలు నిగ్గు తేల్చడానికి సీబీఐ విచారణ జరి పించాలని హైకోర్టు నిర్ణయించింది. దీనికి సన్న ద్ధంగా ఉన్నారా? లేరా? అనే దానిపై వైఖరిని తెలియజేయాలని సీబీఐకి నోటీసులు జారీ చేసింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న వారంతా కీలక స్థానాల్లోని

(మిగతా 2వ పేజీలో)

# ముష్కర మూకలను మట్టిలో కలిపేస్తాం: ప్రధాని మోదీ

మౌనం పాటించారు. అనంతరం మోదీ కొద్దిసేపు ఆంగ్ల భాషలో మాట్లాడారు. పహల్గాం ఉగ్రవాద దాడి వెనుక ఉన్న ముష్కరులందరినీ కచ్చితంగా శిక్షిస్తామని ప్రతిన బూనారు. ఇలాంటి దాడులు మన నైతిక స్థైర్యాన్ని ఏమాత్రం దెబ్బతీయలేవని అన్నారు. శత్రువులు కేవలం నిరాయుధ పర్యాటకులనే కాదు, మనదేశాన్ని లక్ష్యంగా చేసుకొనే సాహసానికి ఒడిగట్టారని చెప్పారు. వారిని మట్టిలో కలిపేస్తామని స్పష్టంచేశారు. దేశంలో మిగిలిన ఉన్న ఉగ్రవాద శేషాన్ని తుదముట్టించే సమయం వచ్చిందన్నారు. ఆయన ఇంకా ఏం చెప్పారంటే...

**కుట్రదారుల వెన్నువిరచడం ఖాయం**

"మిత్రులారా.. బిహార్ గడ్డపై నుంచి మొత్తం ప్రపంచానికి చెబుతున్నా. ఉగ్రవాదులు, వారికి మద్దతిస్తున్నవారు ఎక్కడ దాగి ఉన్నా సరే గుర్తించి, బంధించి, శిక్షిస్తాం. ప్రపంచం అంచుల దాకా వారిని వేటాడుతాం. కలలో కూడా ఊహించలేని విధంగా శిక్ష విధిస్తాం. ఉగ్రవాదులెవరూ తప్పించుకోలేరు. ముష్కర మూకలను చట్టం ముందు నిలబెట్టడం తథ్యం. 140 కోట్ల మంది భారతీయుల సంకల్పం కుట్రదారుల వెన్నువిరచడం ఖాయం. శిక్ష తప్పనిసరిగా ఉంటుందన్న సంగతి గుర్తుంచుకోవాలి. ఈ విషయంలో మన దేశమంతా ఒకే మాటపై ఉంది. మానవత్వాన్ని విశ్వసించే వారంతా మన వెంటే ఉన్నారు. ఉగ్రవాదుల హేయమైన చర్య మనసున్న ప్రతి ఒక్కరినీ కలిచివేస్తోంది. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నా. వారికి దేశమంతా మద్దతుగా నిలుస్తోంది. ఎవరూ అధైర్యపడాల్సిన పని లేదు. ఈ ప్రతికూల సమయంలో మనకు అండగా నిలిచిన ప్రపంచ దేశాల నేతలకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా" అని ప్రధాని మోదీ అన్నారు. ఉగ్రవాద దాడిలో ఎంతోమంది నష్టపోయారు. కొందరు తమ కుమారులను పోగొట్టుకున్నారు. మరికొందరు తమ సోదరులను, జీవిత భాగస్వాములను కోల్పోయారు. బాధితులు దేశవ్యాప్తంగా వేర్వేరు ప్రాంతాలకు చెందినవారు ఉన్నారు. బెంగాల్, కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్, ఒడిశా, బిహార్ తదితర రాష్ట్రాలకు చెందినవారు ముష్కరుల రాక్షసత్వానికి బలయ్యారు. కార్గిల్ నుంచి కన్యాకుమారి దాకా దేశమంతటా ఆగ్రహావేశాలు, విచారం ఒకేలా వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి దారుణాలు ఇకపై జరగడానికి వీల్లేదు. వేగవంతమైన అభివృద్ధి కావాలంటే శాంతి, భద్రతలతో కూడిన పరిస్థితులు అత్యంత కీలకం.



# పంజాగుట్ట కేసులో మాజీ ఎమ్మెల్యే షకీల్ అరెస్ట్



హైదరాబాద్: పంజాగుట్ట కేసులో మాజీ ఎమ్మెల్యే షకీల్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆయనను అదుపులోకి తీసుకున్న పంజాగుట్ట పోలీసులు.. కోర్టులో హాజరు పరిచారు. కాగా, అనారోగ్య కారణాలు చూపెట్టడంతో షకీల్‌కి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ముఖ్యంగా ప్రజాభవన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం కేసులో.. సాక్ష్యాలు తారుమారు చేసి తన కొడుకును రక్షించేందుకు ఆయన ప్రయత్నించారనే అభియోగాలు ప్రధానంగా ఉన్నాయి. 2023 డిసెంబర్ 23వ తేదీ రాత్రి అతివేగంగా దూసుకొచ్చిన కారు అక్కడి ట్రాఫిక్ బారికేడ్లను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఏం కాలేదు. అయితే ఘటనపై కేసు నమోదు చేసుకున్న పంజాగుట్ట పోలీసులు అబ్దుల్ ఆసిఫ్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేశారు. అయితే సీసీ కెమెరా ఫుటేజీలో అసలు సంగతి బయటపడింది. బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు సాహిల్ కారును నడపగా.. అతన్ని తప్పించేందుకు షకీల్ తన ఇంటి పని మనిషి ఆసిఫ్‌పై కేసు నమోదు చేయించారు. దీంతో సాహిల్‌ను ఈ కేసులో ప్రధాన నిందితుడిగా పోలీసులు మార్చారు. అటుపై పరారీలో ఉన్న సాహిల్ కోసం పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఈ మొత్తం వ్యవహారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ దుర్గారావు పై సస్పెన్షన్ వేటు పడింది కూడా.

# వీళ్లు తండ్రి చాటు బిడ్డలు అనుకున్నాను... కానీ! చంద్రబాబు

మైండ్ సెట్‌ను మార్చుకుంటే ఏదైనా సాధించగలరని అతి చిన్న వయసులోనే పుస్తకం రాసి నిరూపించిన శరణిని అభినందిస్తున్నా.

**ఎన్టీఆర్ కష్టపడి పైకొచ్చారు**

చిరంజీవి ఒక సంకల్పం తీసుకుని అద్భుత నటుడు అయ్యారు. చిరంజీవి తన జీవితంలో పాజిటివ్ మైండ్‌సెట్ అభివృద్ధి చేసుకుని లక్ష్యాన్ని ఛేదించేవరకు నిరంతర కృషి చేశారు. ఎన్టీఆర్ ఉన్నంతకాలం చిరంజీవి ఒక స్థాయికి ఎదిగారు. ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వచ్చాక ఆకాశమే హద్దుగా చిరంజీవి మహానటుడిగా ఎదిగారు. ప్రతి వ్యక్తి జీవితంలో ఛాలెంజ్, సంక్షోభం వస్తాయి. ఏ రాజకీయ నాయకుడికి రానన్ని సంక్షోభాలు నాకు వచ్చాయి. వాటిని బలంగా ఎదుర్కొని పైకి వచ్చాను. గాంధీ, అంబేద్కర్ సాధారణ కుటుంబం నుంచి వచ్చారు. అంబేద్కర్ అంటరాని తనం, అవమానాలు భరించి రాజ్యాంగాన్ని రాసి చిరస్థాయిగా భావితరాలకు ఆదర్శంగా నిలిచారు.

**అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ**

ఆ రోజుల్లో ఐఐటీలో ఒకశాతం కూడా అడ్మిషన్స్ వచ్చేవి కావు. విద్యాసంస్థల అధినేతలను పిలిచి ఐఐటీలో మనం నెంబర్ వన్‌గా ఉండాలని చెప్పాను. తర్వాత వచ్చిన మార్పులతో 20 శాతం సీట్లు మనవాళ్లే సాధిస్తున్నారు. బిట్స్ పిలానీలో 70 శాతం తెలుగువారే ఉండేవారు. ఇంతమంది ఎలా వస్తున్నారు, మార్కులు తారుమారు చేస్తున్నారేమోనని వాళ్ల సొంత వ్యవస్థతో పరీక్షలు నిర్వహించినా ఏమాత్రం తగ్గకుండా మనవాళ్లు ఎంపికయ్యారు. గతంలో సరైన టెక్నాలజీ ఉండేదికాదు. ఇప్పుడు టెక్నాలజీతో పాటు రియల్ టైం సమాచారం వచ్చింది. క్వాంటమ్ వ్యాలీ కూడా వచ్చేసింది. క్వాంటమ్ వ్యాలీ ఏంటనేది చాలా మందికి తెలీదు... ప్రస్తుతం పని చేస్తున్న కంప్యూటర్ల కంటే వెయ్యి రెట్లు వేగంగా పని చేయడమే క్వాంటమ్ వ్యాలీ. దీనిని అమరావతిలో ఏర్పాటు చేస్తున్నాం.

**ప్రధాని మోదీకి సంఘీభావంగా నిలబడాలి**

'మైండ్ సెట్ షిఫ్ట్ పుస్తకం ప్రతి ఒక్కరూ చదవాలి. మనం చేసే ఆలోచనలు, పాజిటివ్ ఆలోచనలు ఉన్నత స్థాయికి తీసుకొస్తాయి. నేను సీఎంగా ఉన్నసమయంలో చిరంజీవి కలిశారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రజల కోసం బ్లడ్ బ్యాంక్ పెడతాను.. స్థలం ఇవ్వాలని కోరారు. సినిమాల్లో ఉండి సామాజిక సేవ కోసం మంచి ఆలోచన చేసిన మొదటి వ్యక్తి చిరంజీవి. ప్రజల్ని, విద్యార్థులను మోటివేట్ చేయడం గొప్ప కార్యక్రమం. 11 ఏళ్లుగా దేశానికి మోదీ ప్రధానిగా ఉన్నారు. దేశంలో సుస్థిర ప్రభుత్వం ఏర్పాటైంది. భారతదేశం ప్రస్తుతం 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. భవిష్యత్‌లో మొదటి స్థానానికి చేరుకుంటుంది. పహల్గామ్‌లో ఉగ్రవాదులు దాడిచేసి 26 మందిని పొట్టనబెట్టుకున్నారు. దేశం సుస్థిరంగా ముందుకెళ్లే సమయంలో అస్థిర పరిస్థితులు సృష్టించాలని దాడులకు తెగబడ్డారు. దీన్ని ప్రతి భారతీయుడు ఖండించాలి. దేశంలో అరాచకాలు జరిగినప్పుడు కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీకి సంఘీభావాన్ని తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉంది... అని సీఎం చంద్రబాబు అన్నారు.

# ప్రపంచానికి మోడల్‌గా తెలంగాణను చూపుతాం

ప్రజలకు అందుతున్న సంక్షేమాన్ని ప్రపంచానికి తెలియజేస్తామన్నారు. అనంతరం భారత్ సమ్మిట్ ఏర్పాట్లను టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, డిప్యూటి సీఎం భట్టి, మంత్రి ఉత్తమ్, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథ్ తదితరులు సమీక్షించారు.

**డెలివరింగ్ గ్లోబల్ జస్టిస్ ఇతివృత్తంతో..**

భారత జాతీయ కాంగ్రెస్ 140వ వార్షికోత్సవం, అలీనోద్యమానికి ఆధారమైన 1955 నాటి బండుంగ్ సదస్సు జరిగి 70 ఏళ్లు పూర్తయిన సందర్భంగా డెలివరింగ్ గ్లోబల్ జస్టిస్ ఇతివృత్తంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ సదస్సు నిర్వహిస్తోంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ 'న్యాయ్'ఆలోచన ఆధారంగా ఇది రూపొందింది. భారతీయ విలువలతో కూడిన న్యాయమైన, ఉదారవాద ప్రపంచ వ్యవస్థను నిర్మించే లక్ష్యంతో సదస్సు నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు తొలిరోజు సదస్సులో స్వాగతోపన్యాసం చేయనుండగా రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక ప్రసంగాలు చేయనున్నారు. అనంతరం 'హైదరాబాద్ డిక్లరేషన్'ను ప్రకటిస్తారు. సదస్సు ముగింపు సమావేశంలో ప్రియాంక గాంధీ, కె.సి.వేణుగోపాల్ ప్రసంగించనున్నారు.

# 'భూదాన్'పై సీబీఐ విచారణ!

ఉన్నతాధికారులని, వారిపై ఆరోపణలు కూడా అంతే తీవ్రంగా ఉన్నాయని వ్యాఖ్యానించింది. తీర్పు వెలువడే వరకు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారం గ్రామంలోని సర్వే నంబర్లు 181, 182, 194, 195లోని భూములను నిషేధిత జాబితాలో చేర్చాలని అధికారులకు స్పష్టం చేసింది. తమ ముందున్న పిటిషన్‌పై నిర్ణయం తీసుకునే అధికారాన్ని రాజ్యాంగం కల్పించిందని, ఆ మేరకు ఆర్టికల్ 226ను వినియోగించుకుని ఈ ఆదేశాలు ఇస్తున్నామని తేల్చిచెప్పింది. తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు ఆ భూములను విక్రయించడం, బదిలీ చేయడం సహా ఎలాంటి చర్యలు చేపట్టవద్దని ప్రతివాదులకు స్పష్టంచేసింది. అదీగాక, ఆరోపణల తీవ్రత దృష్ట్యా పిటిషన్ ఉపసంహరించుకునే అవకాశాన్ని పిటిషనర్‌కు ఇవ్వడం లేదని పేర్కొంది. ఒకవేళ పిటిషనర్ ఉపసంహరించుకోవాలని భావించినా అనుమతించవద్దని రిజిస్ట్రీని ఆదేశించింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశిస్తూ.. తదుపరి విచారణను వేసవి సెలవుల తర్వాతకు వాయిదా వేసింది. భూకబ్జాలో 26 మంది ఉన్నతాధికారులు: రంగా రెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారంలో భూ కబ్జాలపై ఫిబ్రవరి 16న, మార్చి 8న అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదంటూ అంబర్‌పేట్‌కు చెందిన బిర్లా మహేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

## పహల్గాం ఉగ్ర దాడి..

# హైదరాబాద్‌లో హైఅలర్ట్

హైదరాబాద్: పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. నగరంలోని సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా పెట్టారు. పాత బస్తీతో పాటు వివిధ ప్రాంతాలపై పోలీసులు నజర్ పెట్టారు. పర్యాటక ప్రాంతాల్లో తనిఖీలు ముమ్మరం చేశారు. నగరంలోని గతంలో టెర్రరిస్టుల దాడులకు గురైన ప్రాంతాలు సహా పలు ప్రాంతాల్లో భద్రతా సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. మరో వైపు, తిరుమలలో కూడా భద్రతను కట్టుదిట్టం చేశారు అధికారులు. పహల్గాంలో ఉగ్ర దాడి జరిగిన నేపథ్యంలో టీటీడీ.. తిరుమలలో సెక్యూరిటీని కట్టుదిట్టం చేసింది. తిరుమలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో తిరుమలలో సెక్యూరిటీని పెంచారు. తిరుమల ఘాట్ రోడ్డులోని లింక్ రోడ్డు సమీపంలో వాహనాలను టీటీడీ విజిలెన్స్ అధికారులు తనిఖీ చేస్తున్నారు. ఈ క్రమంలో అనుమానం వచ్చిన వాహనాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. తిరుమలలో అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్.. గెలుపు ఎవరిది?

హైదరాబాద్: నేడు హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక ఓట్ల లెక్కింపు జరగనుంది. ఉదయం 8 గంటలకు జీహెచ్‌ఎంసీ హెడ్ ఆఫీస్‌లో కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇక, బుధవారం జరిగిన ఎన్నికల్లో 78.57 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. మొత్తం 112 ఓట్లకు గాను పోలైన 88 ఓట్లు. స్థానిక ఎమ్మెల్సీ ఎన్నికల్లో 66 మంది కార్పొరేటర్లు, 22 మంది ఎక్స్ అఫీషియో సభ్యులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం కార్పొరేటర్లు, ఎక్స్ అఫీషియా సభ్యులు పోలింగ్ లో పాల్గొన్నారు. కాగా, బీఆర్ఎస్ కార్పొరేటర్లు, ఎక్స్ అఫీషియో సభ్యులు ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. ఎన్నికల బరిలో కేవలం బీజేపీ, ఎంఐఎం మాత్రమే నిలిచాయి. ఎంఐఎం నుంచి మీర్జా రియాజ్‌ఉల్ హసన్, బీజేపీ నుంచి గౌతమ్ రావు పోటీ చేశారు. ఇక, ఈ ఎన్నికల్లో గెలుపై ఎంఐఎం ధీమాగా ఉంది. బీజేపీ మాత్రం క్రాస్ ఓటింగ్‌పై ఆశలు పెట్టుకుంది. ఎన్నికల్లో ఇద్దరే అభ్యర్థులు బరిలో ఉండటం.. పోల్ అయ్యింది 88 ఓట్లే కావడంతో రెండు గంటల్లోనే ఫలితం వెలువడే అవకాశం ఉంది.



# నేడు కశ్మీర్‌కు రాహుల్

న్యూఢిల్లీ: కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ శుక్రవారం జమ్మూకశ్మీర్ వెళ్లనున్నారు. పహల్గాం ఉగ్ర దాడి బాధితులను ఆయన పరామర్శించనున్నారు. అనంతనాగ్ వైద్య కళాశాలలో చికిత్స పొందుతున్న బాధితులతో రాహుల్ మాట్లాడతారని కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. అమెరికా పర్యటనను అర్ధంతరంగా ముగించుకుని తిరిగి వచ్చిన రాహుల్ గురువారం సీడబ్ల్యూసీ భేటీలో పాల్గొన్నారని తెలిపాయి. అనంతరం అఖిల పక్ష సమావేశంలోనూ ఆయన పాలుపంచుకున్నారు.

**సీడబ్ల్యూసీ తీర్మానం.. మృతులకు ఘన నివాళి**

ఇదిలా ఉండగా.. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్ర దాడి ముమ్మాటికీ భావోద్వేగాలను రెచ్చగొట్టే చర్యేనని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) ప్రకటించింది. ఈ దారుణ ఘటనను తీవ్రంగా ఖండించింది. ఈ ఘటనకు పాకిస్తానే సూత్రధారి. ఈ ఉగ్రవాద చర్య మన గణతంత్ర విలువలపై ప్రత్యక్ష దాడి. దేశవ్యాప్తంగా భావోద్వేగాలను రెచ్చగొట్టడానికి హిందువులను ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకుంది. ఇటు వంటి తీవ్రమైన రెచ్చగొట్టే చర్యలను, సీమాంతర ఉగ్రవాదా న్ని సమష్టిగా, దృఢసంకల్పంతో ఎదుర్కోవాలని పునరుద్ఘాటి స్తున్నాం అంటూ సీడబ్ల్యూసీ పేర్కొంది.

**నిఘా వైఫల్యాలపై విశ్లేషణ అవసరం..**

ప్రభుత్వ నిఘా వైఫల్యాన్ని ఈ సందర్భంగా సీడబ్ల్యూసీ ఎత్తి చూపింది. 'పహల్గాం మూడంచెల భద్రతా వ్యవస్థ కలిగి ఉండే శత్రుదుర్భేధ్యమైన అత్యంత భద్రత కలిగిన ప్రాంతం. కేంద్ర హోం శాఖ పరిధిలోని ఒక కేంద్రపాలిత ప్రాంతం. అలాంటి ప్రాంతంలో ఇంతటి తీవ్ర దాడి చోటుచేసుకుంది. ఈ సమయంలో నిఘా వైఫల్యాలు, భద్రతా లోపాలపై సమగ్ర విశ్లేషణ చేపట్టాల్సిన అవసరం విస్తృత ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఎంతో అవస రం. బాధిత కుటుంబాలకు నిజంగా న్యా యం జరిగే ఏకైక మార్గం ఇదే' అని సీడబ్ల్యూసీ పేర్కొంది. అలాగే, లక్షలాది మంది పాల్గొనే అమర్‌నాథ్ యాత్రకు పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలి. పర్యాటకంపై ఆధారపడ్డ కశ్మీర్ ప్రజల జీవనోపాధిని కాపాడాలి' అని కేంద్రానికి సూచించింది.

**రాజకీయ ప్రయోజనాలొద్దు..**

ప్రజల్లో విభజన బీజాలు నాటేందుకు పహల్గాం దాడిని బీజేపీ అధికారిక, అనుకూల సోషల్ మీడియా వేదికలు వాడుకోవడం దారుణమని సీడబ్ల్యూసీ తెలిపింది. కాగా, పహల్గాం దాడిలో అసువులు బాసిన వారికి నివాళులర్పించేందుకు శుక్రవారం పార్టీ శ్రేణులు అన్ని రాష్ట్రాలు, జిల్లాల్లో క్యాండిల్‌మార్చ్ నిర్వహిస్తాయని అనంతరం కేసీ వేణుగోపాల్ ప్రకటించారు.

# ఆ దిశగానే భారత్ సమ్మిట్: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించబోయే భారత్ సమ్మిట్ లో వంద దేశాలకు సంబంధించిన 450 ప్రతినిధులు పాల్గొంటున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క్ స్పష్టం చేశారు. భారతదేశం అలీనోద్యమం తీసుకొని ప్రపంచానికి నాయకత్వం వహిస్తుందని, ఆ దిశగానే సమ్మిట్ నిర్వహిస్తున్నామన్నారు భట్టి విక్రమార్క. ఈరోజు(గురువారం) హెచ్‌ఐసీసీ నుంచి మాట్లాడిన భట్టి విక్రమార్క. ' రాహుల్ గాంధీ ఆలోచన మేరకు ఈ సమ్మిట్ నిర్వహిస్తున్నాం. ఉదయం గం. 7.30ని.ల నుంచి గం.10.30 ని.ల వరకూ ఎన్ఆర్జీసీ పథకం ఫీల్డ్ విజిటింగ్ చేస్తాం. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమం వివరిస్తాం. 2:45 నుంచి 4 గంటల వరకు తెలంగాణ ప్రభుత్వం భవిష్యత్ కోసం ఏం చేస్తుందనేది వివరిస్తాం. వివిధ దేశాల మధ్య యుద్ధాలు జరుగుతున్న సమయంలో శాంతిని నింపేందుకు ఈ సమ్మిట్ ఉపయోగపడుతుంది. శనివారం సాయంత్రం ఇందిర మహిళ శక్తి బజార్ శిల్పకళ వేదిక సందర్శిస్తాం. పెహల్గామ్ ఉగ్రదాడి దురదృష్టకర సంఘటన. ఈ ప్రాంతాన్ని రేపు రాహుల్ గాంధీ సందర్శిస్తారు. అనంతరం భారత్ సమ్మిట్ కి రాహుల్ గాంధీ హాజరు అవుతారు. అహింస, సత్యాగ్రహ పద్ధతి ప్రపంచం పాటించాలని కోరుకుంటున్నాం. భారత్ సమ్మిట్ ద్వారా వివిధ దేశాల ప్రతినిధులు తెలంగాణకి వస్తారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న వనరుల వివరిస్తాం. న్యాయం అన్ని వర్గాలకు దక్కాలనేది కాంగ్రెస్ మూల సిద్ధాంతాలు. మా ప్రభుత్వం ద్వారా ప్రపంచానికి ఈ మూల సిద్ధాంతం తెలియజేస్తాం. ప్రగతిశీల భావజాలం ఉన్న, న్యాయ సిద్ధాంతం ఉన్న పార్టీలను ఈ సమ్మిట్ కి ఆహ్వానిస్తాం' అని భట్టి పేర్కొన్నారు. భారత్ ఫౌండేషన్ సహకారంలో ఈ నెల 25, 26వ తేదీల్లో హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్(హెచ్ఐసీసీ)లో భారత్ సమ్మిట్ 2025 నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది.

# అందుకే మేడిగడ్డ బరాజ్ కుంగింది

సంబంధించిన అంశాల్లో లోపాలున్నట్టు నిర్ధారించింది. నిర్మాణ లోపాలకు తోడుగా బరాజ్ కింద బుంగలు ఏర్పడి ఇసుక కొట్టుకుపోవడం, దిగువ ప్రాంతంలోని అప్రాన్ సీసీ బ్లాకులు కొట్టుకుపోవడంతో 7వ బ్లాక్ కుంగిపోయి బరాజ్ పూర్తిగా నిరుపయోగంగా మారిందని కమిటీ స్పష్టం చేసింది. బరాజ్‌లోని ఇతర బ్లాకుల్లో సైతం ఇలాంటి లోపాలే ఉండవచ్చని అంచనా వేసింది. మేడిగడ్డ తరహాలోనే అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల డిజైన్లు, నిర్మాణంలో లోపాలుండటం, సమస్యలు ఉత్పన్నం కావడంతో అవి కూడా దుర్బల స్థితిలో ఉన్నాయని తెలిపింది. ఈ నేపథ్యంలో మూడు బరాజ్‌లపై అన్ని కోణాల్లో సమగ్ర అధ్యయనం జరపాలని సిఫారసు చేసింది. బరాజ్‌లపై జరిపే పరీక్షలు, పరిశోధనల ఆధారంగా వాటి పునరుద్ధరణకు ప్రణాళికలు, డిజైన్లను రూపొందించి అమలు చేయాలని కోరింది. ఎన్డీఎస్ఏ తుది నివేదికను రెండు నెలల కిందే కేంద్రానికి సమర్పించగా, గురువారం మీడియాకి అందింది.

**నివేదికలోని ముఖ్యాంశాలు..**

ఎలాంటి సైట్ ఇన్వెస్టిగేషన్లు నిర్వహించకుండానే అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల లోకేషన్లు మార్చాలని హైపవర్ కమిటీ నిర్ణయం తీసుకుందని నిపుణుల కమిటీ తప్పుబట్టింది. మేడిగడ్డ బరాజ్ డిజైన్ల తయారీ, నిర్మాణం కోసం నిర్వహించిన జియోటెక్నికల్ పరీక్షలు.. పునాదుల కింద భూగర్భంలోని వైవిధ్యాన్ని తెలుసుకోవడానికి ఏ మాత్రం సరిపోవు. బరాజ్ 7వ బ్లాక్ కుంగడానికి కారణాలను విశ్లేషించడానికి 22 బోర్ రంధ్రాలు చేసి జియోటెక్నికల్ పరీక్షలను నిర్వహించాలని ఎన్డీఎస్ఏ ప్రతిపాదించగా, కేవలం 9 రంధ్రాలు చేసి పరీక్షలు చేశారు. దీంతో కమిటీకి అవసరమైన సమాచారం ఈ పరీక్షల ద్వారా లభించలేదు. ఎన్డీఎస్ఏ నిపుణుల కమిటీ మూడు బరాజ్‌లను సందర్శించి చూడగా మూడింటిలోనూ గణనీయమైన రీతిలో నిర్మాణ లోపాలు కనిపించాయి. అన్నారం, సుందిళ్ల బరాజ్‌లలో సైతం బుంగలు ఏర్పడి సీపేజీ జరిగింది. బరాజ్‌లకి మరింత నష్టం జరగకుండా గత వర్షాకాలానికి ముందు తీసుకోవాల్సిన అత్యవసర చర్యలతోపాటు వైఫల్యాలను నిర్ధారించడానికి జియోఫిజికల్, జియోటెక్నికల్ పరీక్షలు నిర్వహించాలని కమిటీ సిఫారసు చేయగా, వాటిని తగిన రీతిలో చేయడంలో నీటిపారుదల శాఖ విఫలమైంది. అధ్యయన పరీక్షలకు ముందే మేడిగడ్డ బరాజ్ పునాదులకు బోర్‌హోల్ రంధ్రాలు చేసి గ్రౌటింగ్‌తో బుంగలను మూసివేయడంతో వైఫల్యానికి కారణాలు తెలిపే సాక్ష్యాధారాలకు నష్టం జరిగింది.

**మేడిగడ్డ 7వ బ్లాక్ తొలగించాలి**

మేడిగడ్డ బరాజ్‌లో కుంగిపోయిన 7వ బ్లాక్‌ను పక్కనే ఉన్న ఇతర బ్లాకులకు నష్టం జరగకుండా అత్యంత జాగ్రత్తగా తొలగించాలని ఎన్డీఎస్ఏ నిపుణుల కమిటీ సిఫారసు చేసింది. సాధ్యం కాని పక్షంలో 7వ బ్లాకు స్థిరంగా ఉండేలా పటిష్టపరచాలని సూచించింది. రెండింటిలో ఏ నిర్ణయం తీసుకున్నా పక్కన ఉన్న ఇతర బ్లాకులకు నష్టం జరగకుండా చూడాలని చెప్పింది.

# సంపాదకీయం

## నారాయణబాబు కవిత్వ ఆల్కెమీ

"కవిత్వం ఒక ఆల్కెమీ, దాని రహస్యం కవికే తెలుసును" అని దేవరకొండ బాల గంగాధర తిలక్ ప్రకటిస్తూ ఓ నలుగురు కవుల పేర్లు ఇచ్చాడు. కానీ కవిత్వాన్ని ఆల్కెమీ (రసచర్య) చేయగల తెలుగుకవి శ్రీరంగం నారాయణబాబు... "కవిత్వం ఒక ఆల్కెమీ, దాని రహస్యం కవికే తెలుసును" అని దేవరకొండ బాల గంగాధర తిలక్ ప్రకటిస్తూ ఓ నలుగురు కవుల పేర్లు ఇచ్చాడు. కానీ కవిత్వాన్ని ఆల్కెమీ (రసచర్య) చేయగల తెలుగుకవి శ్రీరంగం నారాయణబాబు మాత్రమే! తన కాలం నాటి భావకవులు రాత్రి ఆకాశాన్ని పూలతోటగాను, నక్షత్రాలను పూలుగాను వర్ణన చేశారు. నారాయణబాబు "నల్లని త్రాచుకోరలు/ తెల్లని మశూచి కుండలు/ గగనమ్మున చుక్కలు" అని రాయగలిగాడు. తానూ, శ్రీశ్రీ తొలినాళ్లలో భావకవిత్వాన్ని రాశామని, అనంతర కాలంలో దానిని తామే విసిరికొట్టామని నారాయణబాబు అన్నాడు. పురిపండా అన్నట్లు "తొలిదినాల్లో నారాయణబాబు అచ్చమైన భావకవి. కట్టుబడిలో, జుత్తులో, వేషంలో కూడా!" కవిత్వంపై నారాయణబాబు తన అభిప్రాయాన్ని ఇలా ప్రకటించాడు: "కవిత్వమంటే అతి మృదులమైనదీ, బహుసరళమైనదీ, మందుగుండులాంటిదీ. జాగ్రత్త! ఖబడ్దార్! సాంద్రతరమైన నిబిడమైన భాషావిపిన విటపీ వీథుల గంభీరత కాదుబీ గుబురులు గుబురులుగా గుమిగూడిన పాదపశ్యామల పత్రాళిలో అలముకొంటున్న నీరవ నీరంధ్ర భయదాంధకార జీమూతాళి!"1930-50 సంవత్సరాల నడుమ నారాయణబాబు రాసిన నలభై కవితల్ని ఆరుద్ర 1972లో 'రుధిరజ్యోతి' కవితా సంపుటిగా ముద్రించాడు. 47 ఏళ్ళ తరువాత 2019లో ఈ పుస్తకాన్ని విజయనగరం నుండి ఎన్. కె. బాబు పునర్ముద్రించాడు.

'కపాలమోక్షం' కవితలో శివుని తపస్సును ఉగ్రంగా, స్వభావసిద్ధంగా వర్ణిస్తాడు నారాయణబాబు. మునులూ, ప్రాణులూ శివుడిని తపస్సు వీడమని ప్రార్థిస్తారు. కళ్ళు తెరిచేసరికి చేతి లోని బ్రహ్మకపాలం నశించిపోతుంది. భిక్షాపాత్రగా కపాలం కావాలని "పటపట పళ్ళు కొరికినాడు" శివుడు. "తురకల గోరీలందున/ క్రైస్తవుల సమాధులందున/ హిందూ శ్మశానవాటుల/ కపాలములు వికవిక నవ్వినవి" అంటాడు. ఔను! మతం మానవులకే గాని, కపాలాలకు లేదు కదా! అదే సమయంలో భగత్ సింగ్‌ను ఉరితీస్తారు. "భారతవీరుని/ కపాల మొక్కటి/ కపర్ది చేతిని/ రివ్వున వాలింది" అని రాస్తాడు నారాయణబాబు, భగత్ సింగ్ పేరు చెప్పకుండానే! శివుని కంటి మంటకు చేతిలోని బ్రహ్మకపాలం నశిస్తే దాని స్థానంలో దేశం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్ పుఱ్ఱె చేరిందట. దేశభక్తుని పుఱ్ఱె బ్రహ్మకపాలం కంటే గొప్పదని ధ్వనిస్తోంది కదూ! పౌరాణిక ఇతివృత్తాన్ని నేరుగా తీసుకొని, ఆధునిక సంఘటనకు ముడిపెట్టి గొప్ప ఫలితాన్ని సాధిస్తాడు. ఈ కవిత చదివిన రోణంకి అప్పలస్వామి "నారాయణబాబు కవనం మన్ను నుంచి మానవులను సృష్టిస్తుంది," అన్నాడు. "వెయ్యేళ్ళ తెలుగు కవితా భవనానికి నారాయణబాబు ఈ 'కపాలమోక్షం' ద్వారా ఒక ఆధునిక కవితా గవాక్షాన్ని ఆవిష్కరించాడు" అని విశ్లేషిస్తాడు సోమసుందర్.'ఊరవతల' కవితలోని ఈ పంక్తులను చూడండి: "పోయిన ఆ యేటి నవ్వె/ పుక్కిట నెమరేసుకుంటు/ గండశిల నీడ లోన/ కనుమోడ్చెను/ గార్దభస్వామి" ఇక్కడ కవి ఎండిన సెలయేరును వర్ణిస్తున్నాడు. కెరటాల పొంగును ఏటి నవ్వుగా ఉత్ప్రేక్షించాడు. ప్రస్తుతం ఏరు ఎండిపోయింది. ఆ పొంగును గాడిద తన నోటి నురుగుగా నది గతకాలపు ఉచ్ఛ స్థితిని నెమరు వేసుకుంటుందట. "బ్రహ్మజెముడు కంచె మధ్య/ పూర్ణిమ సంధ్యల్లోన/ గడియైనా ఉదయాద్రిని/ రుధిరజ్యోతై వెలిగే జాబిల్లి/ మృతశరీర ఆక్రమణ/ ఘటాకాశ అరుణారుణ/ రక్తసిక్త మోముతోడ.. గాజుకళ్ళ పురిటి పిల్ల!" తల్లిచే పారేయబడ్డ రక్తసిక్త పురిటిపిల్లను రుధిరజ్యోతై వెలిగే జాబిల్లిగా ఊహ చేయడం నారాయణబాబుకే తెలిసిన విద్య."శ్రీశ్రీ కవిత ఛందస్సుల జలపాత వేగంతో ఉరకలిడి బాహ్యస్వరూపంతో పాఠకుణ్ణి లోగొంటే, నారాయణబాబు కవిత సెలయేటి మార్దవంతో పఠిత హృదయంలో చేరి అనంత భావజాలాన్ని ప్రేరేపుతుంది," అని సోమసుందర్ తీర్పునిస్తాడు.

"రుధిర జ్యోతిర్/ జ్వలనా లలనా/ ప్రియుండ!/ విప్లవ ఋషిని/ విద్రోహ కవిని," అని రాస్తాడు నారాయణబాబు. రుధిరజ్యోతిర్జ్వలనాన్ని లలనతోను, ఋషిని విప్లవంతోనూ సంపర్కం చేయించి, కొత్తదైన రసాయన చర్యను కలిగిస్తాడు. పాఠకుల మనసుల్లో భావాన్ని గింగిర్లు కొట్టిస్తాడు. 'విద్రోహం' అనే పదం నజ్రుల్ ఇస్లాం ప్రభావంలో నారాయణబాబు రాశాడు. 1930ల్లో బంగ్లా మహాకవి నజ్రుల్ ఇస్లాం, హరీంద్రనాథ ఛటోపాధ్యాయుల ప్రభావం దేశమంతటా ప్రసరించింది."భారతీయ సంప్రదాయం ఇతని కవితలో చక్కగా జాలు వారుతూ ఉంటుందిబీ అధివాస్తవికత ఉందంటారే గాని నారాయణబాబు సర్రియలిస్టు కాదు. చివరికి 'మౌన శంఖం' అనే ఒక్క సర్రియలిస్టు కవిత రాశాడు. అంతే!" అని రోణంకి అప్పలస్వామి చెప్పిన మాటలు అక్షరసత్యాలు.ప్రాచీన సాహిత్యంలో శ్రీకృష్ణదేవరాయల వారి 'ఆముక్తమాల్యద' కావ్యం ఎలాంటిదో, ఆధునిక సాహిత్యంలో నారాయణ బాబు 'రుధిరజ్యోతి' అలాంటిది. "పలికితుత్ప్రేక్షోపమలు" అని కంఠోక్తిగా చెప్పుకున్న రాయలవారు ఉత్ప్రేక్షాలంకారాన్ని చాలాచోట్ల తన కావ్యంలో వాడుకున్నారు. నారాయణబాబు కూడ 'రుధిరజ్యోతి'లోని కవితల్ని గొప్ప ఊహాశాలిత్వంతో రాశారు.


**-ఎడిటర్**

## ఆయుధాలతో శ్రీనగర్‌లోకి విదేశీయులు.. ఆధారాలు ఉన్నాయన్న పాకిస్థాన్

పెహల్గామ్ దాడి నేపథ్యంలో భారత్ తీసుకున్న కఠిన నిర్ణయాలను వ్యతిరేకిస్తూ పాకిస్థాన్(%ఋఎఅఝఅ%) ప్రతీకార చర్యలకు దిగింది. ఉగ్రదాడిలో పాకిస్థాన్ హస్తం ఉన్నట్లు భారత్ పేర్కొన్న విషయం తెలిసిందే. దీనిపై పాకిస్థాన్ సర్కారు స్పందించింది. పెహల్గామ్ దాడిలో తమ ప్రమేయం ఉన్నట్లు ఆధారాలు చూపాలని పాకిస్థాన్ కోరింది. ప్రపంచ దేశాలకు ఆ ఆధారాలను వెల్లడించాలని పాకిస్థాన్ డిప్యూటీ ప్రధాని, విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ తెలిపారు. ఇవాళ ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్, ఇతరులతో కలిసి మాట్లాడారు.శ్రీనగర్‌లోకి కొందరు విదేశీయులు ఆయుధాలతో ప్రవేశించారని, దానికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని డిప్యూటీ ప్రధాని దార్ తెలిపారు. భారత ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు ఆ వ్యక్తులను శ్రీనగర్‌లో దాచినట్లు పాక్ డిప్యూటీ పీఎం ఆరోపించారు. భారతీయ నిఘా సంస్థలు విదేశీయులకు సపోర్టు ఇస్తున్నాయని, ఆ విదేశీయులు భారత్‌కు ఐఈడీలు సరఫరా చేస్తున్నట్లు విదేశాంగ శాఖ మంత్రి పేర్కొన్నారు. ఒకవేళ భారత్ తమపై ఎలాంటి చర్యలకు దిగినా, దాన్ని ఎదుర్కొనేందుకు పాక్ సైనిక దళాలు సిద్ధంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. పెహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు మృతిచెందారు.

## పహల్గాం ఉగ్రదాడితో సంబంధం లేకపోతే ఎందుకు ఖండించలేదు..!





పహల్గాంలో జరిగిన ఇద్దరు విదేశీయులు సహా 26 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే, దాడిపై పాక్ దౌత్యవేత్తలు, క్రికెటర్లు సైతం స్పందించలేదు. కానీ, పాకిస్తాన్ మాజీ లెగ్ స్పిన్నర్ డానిష్ కనేరియా మాత్రం సొంత దేశ ప్రధాని షాబాజ్ షరీఫ్‌ను ప్రశ్నించాడు. పహల్గామ్ ఉగ్రవాద దాడిలో పాకిస్తాన్‌కు సంబంధం లేకపోతే.. షాబాజ్ ఇప్పటివరకు ఎందుకు ఖండించలేదని నిలదీశారు. పహల్గాం ఉగ్రవాద దాడిలో పాక్ పాత్ర లేకపోతే షెహబాజ్ షరీఫ్ ఇంకా దానిపై ఎందుకు స్పందించలేదు? అకస్మాత్తుగా సైన్యాన్ని ఎందుకు అప్రమత్తంగా ఉంచారు? ఎందుకంటే నిజం ఏమిటో మీకు తెలుసు. మీరు ఉగ్రవాదులను పెంచి పోషిస్తూ మద్దతు ఇస్తున్నారు. మీరు సిగ్గుపడాలి' డానిష్ కనేరియా ఘాటుగా స్పందించాడు.కనేరియా ట్వీట్‌పై ఓ నెటిజన్ స్పందించాడు. 'పాకిస్తాన్‌లోని బలూచిస్తాన్‌లో ఉగ్రవాదాన్ని భారతదేశం స్పాన్సర్ చేస్తోంది. బహుశా భారత రా బృందం కర్మ నుంచి పాఠం నేర్చుకోవచ్చు' అంటూ కామెంట్ చేశాడు. దీనికి కరేనియా బదులిస్తూ 'బలూచ్ ప్రజల బాధలకు కారణమైన వారి పక్షాన నిలబడటానికి మీరు సిగ్గుపడాలి. భారతదేశంపై తప్పుడు ఆరోపణలు వ్యాప్తి చేయడానికి మీరు సిగ్గుపడాలి. మీరు సమాజ విలువలకు ప్రాతినిధ్యం వహించరు. ఏ రూపంలోనైనా ఉగ్రవాదాన్ని సమర్థించడం అవమానకరమైనది' అంటూ బదులిచారు. మరో ట్వీట్‌లో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు స్థానిక కశ్మీరీలను ఎందుకు టార్గెట్ చేయరని ప్రశ్నించాడు. హిందువులే లక్ష్యంగా ఎందుకు దాడులకు తెగబడతారని మండిపడ్డాడు. ఉగ్రవాదం కారణంగా యావత్ ప్రపంచం మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించాడు. మరో ట్వీట్‌లో తాను ఏదైనా ట్వీట్ చేసినప్పుడల్లా కొందరు భారతీయ ముస్లింలు ఎందుకు బాధపడతారని నిలదీశాడు. ఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ, సెనేటర్ బిల్ హాగెర్టీ ట్వీట్‌లను రీట్వీట్ చేశారు. అయితే, పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా మాజీ లెగ్ స్పిన్నర్ పోస్టులు పెట్టడంపై ఓ నెటిజన్ ప్రశ్నలు సంధించాడు. 'మీరు ఎక్కడి నుంచి వచ్చారో నాకు అర్థం కాలేదు. పాక్ తరఫున ఆడుతారు. పాక్ క్రికెట్ ద్వారా పేరు సంపాదించాడు. ఇప్పుడు ఆ దేశానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. సిగ్గుపడాలి' అంటూ కామెంట్ చేయగా.. దీనికి కరేనియా సైతం గట్టిగానే బదులిచ్చాడు. తాను పాకిస్తాన్ లేదంటే.. ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడడం లేదని క్లారిటీ ఇచ్చాడు.పాక్ ప్రజలు సైతం ఉగ్రవాదంతో నష్టపోతున్నారని, శాంతి కోసం నిలబడే వారే నాయకత్వానికి అర్హులని.. అయామక ప్రజలు ప్రాణాలు కోల్పోయినప్పుడు మౌనంగా ఉండే వారు కాదు. ఒకప్పుడు గర్వంగా పాక్ జెర్సీ ధరించాను. క్రికెట్ మైదానంలో నా చెమటను, రక్తాన్ని చిందించాను. కానీ, చివరికి నన్ను పహల్గామ్ దాడి బాధితుల నుంచి భిన్నంగా చూడలేదు. హిందువుగా ఉన్నందుకు మాత్రమే లక్ష్యంగా చేసుకున్నారు. ఉగ్రవాదాన్ని సమర్థించే వారు, హంతకులను రక్షించే వారు సిగ్గు సిగ్గు. నేను సత్యానికి అండగా నిలుస్తాను. నేను మానవత్వానికి అండగా నిలుస్తాను' అంటూ కనేరియా స్పందించాడు. డానిష్ కనేరియా తరఫున క్రికెట్ ఆడిన రెండో హిందు ఆటగాడు. గతంలో అతని కజిన్ అనిల్ దల్పత్ సైతం పాక్ తరఫున బరిలోకి దిగాడు. కనేరియా 2000-2019 మధ్యలో పాక్ తరఫున 61 టెస్టులు ఆడి 261 వికెట్లు తీశాడు. 18 వన్డేల్లో 15 వికెట్లు పడగొట్టాడు. కనేరియా హిందువు అన్న కారణం చేత పాక్ క్రికెట్‌లో ఎన్నో అవమానాలు ఎదుర్కోవాల్సి వచ్చింది. జట్టులో కనేరియా ఉండడం చాలా మంది క్రికెటర్లకు నచ్చేది కాదు. ఈ విషయాన్ని పాక్ మాజీ ఫాస్ట్ బౌలర్ షోయబ్ అక్తర్ స్వయంగా తెలిపాడు. కనేరియా స్పాట్ ఫిక్సింగ్ కేసులో జీవిత కాలం నిషేధం విధించారు. ప్రస్తుతం పాక్, ఆ దేశ క్రికెట్ బోర్డుతో విభేదాల నేపథ్యంలో ఆ దేశాన్ని విడిచిపెట్టి యూకేలో ఉంటున్నాడు.

## పాకిస్తాన్ వెన్నులో వణుకు..!



పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్‌పై భారత్ కఠిన చర్యలకు ఉప్రకమించింది. అయితే, దాడి ఘటన తర్వాత భారత్ ఎలాంటి చర్యలు తీసుకుబోతోందని పాకిస్తాన్ భయాందోళనకు గురవుతున్నది. ఈ క్రమంలో ఈ నెల 24-25 తేదీల్లో జరిగిన ఎకనామిక్ జోన్‌లో కరాచీ తీరంలో ఉపరితలం నుంచి ఉపరితలం వరకు లక్ష్యాలను ఛేదించే క్షిపణులను పరీక్షించేందుకు పాకిస్తాన్ నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే, పరిణామాలన్నింటిని భారతీయ ఏజెన్సీలు నిశితంగా పరిశీలిస్తున్నాయి. గతంలో ఉగ్రవాదులు దాడులకు ఆత్మాహుతికి పాల్పడడంతో 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు వీరమరణం పొందిన విషయం తెలిసిందే. ఆ ఘటన తర్వాత పాకిస్తాన్‌పై భారత్ సైర్జికల్ స్ట్రయిక్స్ నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే మళ్లీ భారత ఎలాంటి దాడులు చేస్తుందోనని పాకిస్తాన్ ఆందోళనకు గురవుతున్నారు. పహల్గాం దాడి తర్వాత పాకిస్తాన్‌పై భారత్ కఠిన చర్యలకు ఉపక్రమించింది. సింధు జలాల ఒప్పందం రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఆ దేశంపై ఆందోళన మరింత పెరిగింది. భారత్ దాడి చేస్తుందని పాకిస్తాన్ భావిస్తున్నది. ఇందులో భాగంగానే మిస్సైల్స్‌ని పరీక్షిస్తుంది. పాకిస్తాన్ వైమానిక దళం, నావికదళానికి నోటీసులు జారీ చేసింది. ఏదైనా దాడి జరిగితే ప్రతిస్పందించాలని సైన్యాన్ని అప్రమత్తం చేసింది. పాకిస్తాన్ నేవీ విన్యాసాలు మొదలుపెట్టిందని భారత్‌లో రక్షణ, భద్రతా సంస్థల వర్గాలు తెలిపాయి. భారత కదలికలను పాక్ పరిశీలిస్తూ వస్తున్నది. పహల్గాం దాడి ఘటనకు పాల్పడిన వారితో పాటు వారి స్పాన్సర్లను జవాబుదారీగా చేస్తామని భారత్ స్పష్టం చేసింది. పాకిస్తాన్‌లో జరుగుతున్న కార్యకలాపాలను భారత ఏజెన్సీలు నిశితంగా గమనిస్తున్నాయి. పాకిస్తాన్ సైన్యం సన్నాహాలను పర్యవేక్షిస్తున్నారు. పహల్గాం దాడి తర్వాత భారతదేశంలో జరిగిన భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (%జజూ%) సమావేశంలో ప్రధాన నిర్ణయాలు తీసుకున్నారు. పహల్గాం దాడితో పాకిస్తాన్ సంబంధాలపై చర్చించారు. పాకిస్తాన్ సరిహద్దు ఉగ్రవాదానికి మద్దతును ఉపసంహరించుకునే వరకు.. 1960 నాటి సింధు జల ఒప్పందాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్లు కేంద్రం చర్యలు తీసుకున్నది. అయితే, భారత ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం తక్షణం ప్రభావం చూపకపోయినా.. దీర్ఘకాలికంగా ఇబ్బందులుపడే అవకాశా లున్నాయి. అలాగే, అట్టారిలోని ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ కూడా తక్షణమే మూసివేశారు. ఎస్ఏఏఆర్సీ వీసా మినహాయింపు పథకం (%ూఎజూ%) కింద పాకిస్తాన్ జాతీయులను భారత్‌లో పర్యటించేందుకు అనుమతించరు. గతంలో పాక్ జాతీయులకు జారీ చేసిన వీసాలు రద్దయ్యాయి. వీసాలు రద్దయిన నేపత్యంలో భారత్‌ను విడిచి వెళ్లేందుకు 48 గంటల సమయం ఉంటుంది.

## భారత్ నిర్ణయాలపై స్పందించిన పాక్.. భారతీయ విమానాలకు గగనతలం మూసివేస్తున్నట్లు ప్రకటన..!




పహల్గాం దాడి ఘటన తర్వాత పాకిస్తాన్‌పై భారత్ చర్యలకు ఉపక్రమించింది. ఆ దేశ పౌరులు వెంటనే భారత్‌ను విడిచి వెళ్లాలని ఆదేశించింది. సార్క్ వీసాలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. అయితే, భారత్ నిర్ణయాలపై సైతం పాక్ స్పందించింది. భారత్‌తోనూ అన్ని వాణిజ్య కార్యకలాపాలు నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. భారత్‌కు చెందిన అన్ని విమానయాన సంస్థలకు చెందిన విమానాలకు పాక్ గగనతలాన్ని తక్షణం మూసివేస్తున్నట్లు పేర్కొంది. ఈ మేరకు పాకిస్తాన్ ప్రధాన కార్యాలయం ప్రెస్‌నోట్ విడుదల చేసిందని జాతీయ మీడియా పేర్కొంది. ఇస్లామాబాద్‌లోని పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ నివాసంలో పాకిస్తాన్ త్రివిధ దళాల అధిపతులు, ఇతర ప్రభుత్వ అధికారులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. పాకిస్తాన్ గుండా లేదంటే.. మూడవ దేశాల నుంచి వెళ్లే వస్తువులతో సహా భారతదేశంతో అన్ని వాణిజ్యాన్ని కూడా నిలిపివేసింది. సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయాలనే భారతదేశ నిర్ణయాన్ని వ్యతిరేకించిందని ఓ నివేదిక తెలిపింది.పాకిస్తాన్‌కు కేటాయించిన నీటిని అడ్డుకోవడం, దారి మళ్లించడం.. దిగువ రాష్ట్రంగా దాని హక్కులను ఉల్లంఘించడం వంటి ఏదైనా చర్యను 'యుద్ధ చర్య'గానే పరిగణిస్తామని పాకిస్తాన్ ప్రభుత్వం పేర్కొంది. దాడి ఘటన తర్వాత పాక్‌పై భారత్ కఠిన చర్యలకు దిగింది. ఈ క్రమంలో పాకిస్థాన్ పౌరులకు వీసా సేవల్ని నిలిపివేసింది. మెడికల్ వీసా సహా పాక్ జాతీయులకు జారీ చేసిన అన్ని వీసాలను రద్దు చేస్తున్నట్లు కేంద్రం వెల్లడించింది. ఇప్పటికే వీసా పొందిన వారికి ఏప్రిల్ 27 వరకు గడువు ఇచ్చింది. ఈ మేరకు విదేశాంగ మంత్రిత్వ శాఖ గురువారం ప్రకటన విడుదల చేసింది. అయితే, మెడికల్ వీసాలపై ఉన్న వారికి మాత్రం కొంత వెసులుబాటు కల్పించింది. ఈ నెల 29 వరకూ వారికి సమయం ఇచ్చింది. వీసా గడువు ముగిసేలోపు భారత్‌ను వీడాలని చెప్పింది. పాక్ పౌరులకు వీసా సేవల్ని నిలిపివేశామని.. ఆ దేశ జాతీయులకు భారత్ జారీ చేసిన అన్ని వీసాలను రద్దు చేశామని.. ఇప్పటికే జారీ చేసిన వీసాలు ఏప్రిల్ 27 వరకూ చెల్లుబాటు అవుతాయన్నారు. మెడికల్ వీసాలు మాత్రం 29 వరకు చెల్లుబాటు అవుతాయని.. భారత్‌లో ఉన్న పాక్ జాతీయులు వీసా గడువు ముగిసేలోపు దేశాన్ని వీడి మీ దేశాలకు వెళ్లిపోవాలని విదేశాంగ శాఖ ప్రకటనలో పేర్కొంది.

## వాఘా బోర్డర్‌ను మూసివేసిన పాకిస్థాన్



న్యూఢిల్లీ: పెహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో వాఘా బోర్డర్‌ను మూసివేస్తున్నట్లు పాకిస్తాన్ ప్రకటించింది. నేషనల్ సెక్యూటీ కమిటీ(ఎన్ఎస్సీ) సమావేశం తర్వాత ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. కశ్మీర్‌లో జరిగిన దాడి తర్వాత భారత్ కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. దీంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న పాకిస్థాన్.. అత్యవసరంగా ఎన్సీసీ మీటింగ్‌ను నిర్వహించింది. పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ షరీఫ్ ఆధ్వర్యంలో మీటింగ్ జరిగింది. ఆ భేటీలో టాప్ సివిల్, మిలిటరీ నేతలు పాల్గొన్నారు. పెహల్గామ్ ఘటన తర్వాత చోటుచేసుకుంటున్న పరిణామాలకు కౌంటర్ ఇచ్చేందుకు రెడీ అవుతున్నారు. పాక్ ప్రధాని కార్యాలయం తన ప్రకటనలో ప్రాంతీయ భద్రతా, జాతీయ భద్రతా పర్యావరణం గురించి పేర్కొన్నది. 1972లో కుదిరిన సిమ్లా ఒప్పందాన్ని సస్పెండ్ చేస్తున్నట్లు పాకిస్థాన్ ప్రకటించింది. దీంతో వాఘా బోర్డర్‌ను మూసివేశారు.పాక్ తీసుకున్న నిర్ణయాలు ఇవే..సింధూ జలాల ఒప్పందం రద్దును వ్యతిరేకించిన పాక్..నీటి మళ్లింపును యుద్ధ చర్యగా భావిస్తాం..వాఘా బోర్డర్ మూసివేత..సార్క్ వీసా మినహాయింపులు భారత్‌కు రద్దు..పాక్‌లో ఉన్న భారతీయులు 48 గంటల్లో వెళ్లిపోవాలి..పాక్‌లో భారత హై కమీషన్ సభ్యుల సంఖ్య 30కి కుదింపు..భారతీయ విమానాలకు తక్షణమే పాక్ ఎయిర్‌స్పేస్ మూసివేత.. భారత్‌తో అన్ని రకాల వాణిజ్యం నిలిపివేత..

# ఉగ్ర దాడికి నిరసనగా దేవేందర్ నగర్ శివాజీ విగ్రహం చౌరస్తాలో కొవ్వొత్తులతో ర్యాలీ


### -పాల్గొన్న బిజెపి నాయకులు కార్పొరేటర్ రావుల శేషగిరి







**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**
కాశ్మీర్లో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ గురువారం గాజులరామారం దేవేందర్ నగర్ శివాజీ విగ్రహం చౌరస్తా నుంచి భారతీయ జనతా పార్టీ డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత ఆధ్వర్యంలో శాంతియుతంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి నాయకులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి , మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు శేఖర్ ముదిరాజు, అసెంబ్లీ కో కన్వీనర్ శివాజీ రాజు, కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు సతీష్ సాగర్ విచ్చేయడం జరిగింది. అతిథులు మాట్లాడుతూ.. పేషం వైపు కన్నెత్తి చూడాలన్న భయపడే విధంగా చర్యలు తీసుకోవాలని పాకిస్తాన్ ఉగ్రవాదులను తరిమి తరిమి చంపాలని అదేవిధంగా హిందువుల ఐక్యత ఎంతో ముఖ్యమని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొట్టు సంజీవరెడ్డి, టిఆర్ఎస్ డివిజన్ నాయకులు కస్తూరి బాలరాజు తెలంగాణ సాయి , నాగభూషణ్ , రావుల శేషగిరి యువసేన సభ్యులు వారితోపాటు యండమూరి లేఅవుట్, జాస్మిన్ గార్డెన్స్, మల్లారెడ్డి నగర్, ద్వారకా నగర్, రామ్కీ వన్ మార్వెల్ అపార్ట్మెంట్స్, ప్రెస్టీన్ ప్యాలెస్ అపార్ట్మెంట్స్ బాలాజీ లేఅవుట్ ఈ కమ్యూనిటీలోని ప్రజలతోపాటు బిజెపి నాయకులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

# చెరువులు, ప్రభుత్వ భూముల కబ్జాపై చర్యలు తీసుకోండి-ఆకుల సతీష్





| S.No | Village | Name | Survey No | Extent (Ac.Gts) | Nature of Land | Classification of Land |
|---|---|---|---|---|---|---|
| 461 | Bachpalle | శిఖం | 338 | 2.2800 | శిఖం | శిఖం/సికం |
| 462 | Bachpalle | Houses/House Sites | 339 | 1.2300 | పట్టా | తరి |
| 463 | Bachpalle | Houses/House Sites | 34/1 | 8.1800 | పట్టా | మెట్ట/ఖుష్కి |
| 464 | Bachpalle | Houses/House Sites | 34/ఆ | 8.1500 | పట్టా | మెట్ట/ఖుష్కి |
| 465 | Bachpalle | Houses/House Sites | 340 | 1.2400 | పట్టా | మెట్ట/ఖుష్కి |
| 466 | Bachpalle | శిఖం | 342 | 0.2100 | శిఖం | శిఖం/సికం |
| 467 | Bachpalle | Houses/House Sites | 343/A/2 | 3.0400 | పట్టా | మెట్ట/ఖుష్కి |
| 468 | Bachpalle | Houses/House Sites | 343/A/3 | 3.2600 | పట్టా | మెట్ట/ఖుష్కి |
| 469 | Bachpalle | Houses/House Sites | 343/A/4 | 7.3100 | పట్టా | మెట్ట/ఖుష్కి |
| 470 | Bachpalle | Government Lands | 343/B | 0.3100 | ప్ర. భూమి/ప్రభుత్వ భూమి/ ప్రభుత్వము | ప్ర.భూమి/ప్రభుత్వ భూమి /సర్కారి |

Showing 461 to 470 of 750 entries

Previous 1 ... 46 47 48 ... 75 Next

Disclaimer - The information provided online is updated, and no physical visit is required.




**బాచుపల్లి, ప్రజాజ్వాల:**
బాచుపల్లి గ్రామం, సర్వే నెంబర్ 338 నందు ప్రభుత్వ భూమి, కర్నాల్ కుంట ఆక్రమణ, అక్రమంగా గోడకట్టుకోవడం, చదును చేసి స్కూల్ కోసం వాడకంపై, 2020లో సర్వే నెంబర్ 338లో 3.21 ఎకరాల విస్తీర్ణం ఉన్న ప్రభుత్వ స్థలం ప్రస్తుతం భూభారతి వెబ్సైట్లో 2.28 ఎకరాలుగా పేర్కొనడంపై తప్పును సరిదిద్దాలని పూర్తి ఆధారాలతో గురువారం బాచుపల్లి డిప్యూటీ ఎమ్మార్వోకి ఫిర్యాదు చేయడం జరిగిందని ఆకుల సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ సర్వే నెంబర్ 338, బాచుపల్లి లో నందు కర్నాల్ కుంట ఎఫ్టిఎల్ నందు సర్వే నెంబర్ 338కొంత భాగం, సర్వేనెంబర్ 337 భాగంతో 3.675 ఎకరాల విస్తీర్ణంలో చెరువు ఉండేదని, సర్వేనెంబర్ 338 ప్రభుత్వ భూమి, చెరువు ఎఫ్టిఎల్, బఫర్ జోన్ అనుకోని కావ్య కాలనీ హుడా అనుమతితో వెంచర్ ఉన్నదని తెలిపారు.

ఇటీవల కాలంలో కావ్య కాలనీ నందు సూర్య గ్లోబల్ స్కూల్ గ్రౌండ్ కోసం చెరువు ఎఫ్ టి ఎల్, ప్రభుత్వ స్థలం ఆక్రమించుకొని మట్టితో చదును చేయడమే కాకుండా కాంపౌండ్ వాల్ నిర్మాణం కూడా చేయడం జరిగిందని, ప్రభుత్వ భూమి చెరువులైన సర్వేనెంబర్ 338లో ఆక్రమణ, అక్రమ కాంపౌండ్ వాల్ నిర్మాణం పై తక్షణమే క్షేత్రస్థాయిలో విచారణ జరపడమే కాకుండా సర్వే చేసి ప్రభుత్వ భూమి, ఎఫ్టిఎల్ ఆక్రమించుకున్న సూర్య గ్లోబల్ స్కూల్ పై 2020లో ఆర్టిఐ ద్వారా మాకు ఇచ్చిన సమాచారం ప్రకారం సర్వే నెంబర్ 3.21ఎకరాలు ప్రభుత్వ భూమి నుండి ప్రస్తుతం భూభారతిలో 3.28 ఎకరాలు మాత్రమే కనిపిస్తుందని, ఇదే కబ్జాదారులకి ఆధారంగా చేసుకొని ఆక్రమించుకున్నారని, తక్షణమే ప్రభుత్వ భూమి విస్తీర్ణాన్ని సవరించాలని ప్రభుత్వ భూమిని పరిరక్షించే ప్రజా అవసరాలకు వినియోగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, ప్రసాద్, చందు, సుధాకర్ రెడ్డి, ఎల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# దాడికి పాల్పడిన ఉగ్రవాదుల్ని ఉరితీయాలి....

### -మల్లారెడ్డి నగర్, చెన్నకేశవరెడ్డి నగర్, ద్వారక నగర్, యండమూరి లేఔట్ సొసైటీ అధ్యక్షుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారంలోని మల్లారెడ్డి నగర్, చెన్నకేశవరెడ్డి నగర్, ద్వారక నగర్, యండమూరి లేఅవుట్ సొసైటీ అధ్యక్షుల ఆధ్వర్యంలోకొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించబడింది, అఖండ భారత వాణిపై దాడులకు పాల్పడిన జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గాంలో అమాయక పౌరులపై ఉగ్రవాద దాడులను తీవ్రంగా ఖండిస్తూ మనం హిందువులమైనటువంటి పలు కాలనీలో ద్వారా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించబడింది, ఇందులో విభేదాలు లేనటువంటి చిన్న నుండి మహిళలు వరకు ఈ ర్యాలీలో పాల్గొన్నారు, మల్లారెడ్డి నగర్ చెందిన బి ఆర్ ఎస్ నాయకులు కస్తూరి బాలరాజు ఈ కార్యక్రమంలో పాల్గొని అన్ని మతాలను గౌరవిస్తూ అన్ని మతాల ప్రజలు పండుగలను కూడా మన పండుగలుగా భావిస్తూ సర్వమత సమ్మేళనంతో, సౌభ్రాతృత్వంతో అఖండ భారతావని ప్రపంచ దేశంలోనే దిగ్విజయంగా అభివృద్ధి చెందాలని భావిస్తున్న ప్రజల మధ్య మతాల చిచ్చురేపాలనుకొని మతాలను అడ్డం పెట్టుకొని మారణకాండను కొనసాగిస్తున్న వారిపై గట్టిగా బుద్ధి చెప్పాలని భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరుకుంటున్నాను. ఈ సందర్భంగా పహల్గాం గతంలో మృతి చెందిన అమాయక పౌరుల కు శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతున్ని




కోరుకుంటున్నాను, ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, శ్రీనివాసరావు, తెలంగాణ సాయి, బైరెడ్డి, రాజేష్, దేవేందర్ రెడ్డి రవికుమార్, వెంకటేశ్వర, రాజు, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# చింతల్ బిపిఎస్ ఒలింపియాడ్ స్కూల్ లో ఘనంగా ఫుడ్ కార్నివల్ ఫెస్టివల్







**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**
చింతల్ ,వెంకటేశ్వర నగర్ లోని బిపిఎస్ ఒలింపియాడ్ పాఠశాలలో బుధవారం పాఠశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ టి పూర్ణిమ ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ నేపథ్యంలో పాఠశాల చైర్మన్ శ్రీ టి వి ఆర్ కోటిరెడ్డి మరియు డా. పూర్ణిమ రిబ్బన్ కటింగ్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో పిల్లలు ఎంతగానో ఇష్టపడే వెజ్ మంచూరియా , నూడిల్స్ , కేక్, ఐస్ క్రీం వంటి పలు రకాల ఫుడ్ ఐటమ్స్ విక్రయించడం జరిగింది. ఎంతో శుచిగా , రుచిగా , వేడివేడిగా వండించిన వివిధ రకాల ఆహార పదార్థాలను కొనుగోలు చేసి , తృప్తిగా తిని వెళ్ళడం జరిగింది. ఇందులో ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దేశంలో వడగాలుల మంట.. రాష్ట్రాలకు IMD వార్నింగ్?..

## తెలంగాణాలో 21 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

**హైదరాబాద్ – ప్రజాజ్వాల ప్రతినిధి**
దేశంలో రోజు రోజుకీ భానుడు భగభగ మండుతున్నాడు. ఓ వైపు విపరీతమైన ఎండలు.. మరోవైపు వడగాలుల మంటలు దీంతో దేశవ్యాప్తంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారత వాతావరణ శాఖ పలు రాష్ట్రాలకు వార్నింగ్? ఇచ్చింది. దక్షిణాది రాష్ట్రాల్లో బలమైన ఈదురుగాలు, మెరుపులు, పిడుగులు పడే అవకాశం ఉందని తెలిపింది. తెలంగాణలోని పలు జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని వెల్లడించింది. దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వడగాలులు వీయనున్నట్లు భారత వాతావరణ విభాగం (%×వీణ%) హెచ్చరించింది. ముఖ్యంగా ఉత్తర, మధ్య భారతదేశంలో వీటి ప్రభావం ఎక్కువగా ఉన్నట్లు వెల్లడించింది. ఇందులో దక్షిణ ఉత్తర్?ప్రదేశ్, మధ్యప్రదేశ్, హరియాణా, విదర్భ ప్రాంతాలు ఉన్నాయి. ఈ ప్రాంతాలకు యెల్లో ప్రమాద హెచ్చరికలు జారీ చేసింది. గుజరాత్?, తమిళనాడు, మహారాష్ట్రతో పాటు మధ్యప్రదేశ్?లోని కొన్ని ప్రాంతాల్లో వడగాలులు ప్రభావం ఉంటుందని %×వీణ% తెలిపింది. వడగాలుల కారణంగా ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయని వివరించింది.

అయితే, ఈశాన్య రాష్ట్రాలైన అసోం, మణిపుర్, మేఘాలయ్, నాగాలాండ్, త్రిపుర, మిజోరంలో భారీ వర్షాలు పడనున్నట్లు తెలిపింది. దక్షిణాది రాష్ట్రాల్లో బలమైన ఈదురుగాలు, మెరుపులు, పిడుగులు పడే అవకాశం ఉన్నట్లు అంచనా వేసింది. ఉత్తరాఖండ్?లోని కొన్ని ప్రాంతాల్లోనూ పిడుగుల పడే ఛాన్స్ ఉందని %×వీణ% చెప్పింది. తెలంగాణలో రానున్న రెండు రోజుల్లో పలు జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఆదిలాబాద్, కుమురం భీం, నిజామాబాద్, మంచిర్యాల..నిర్మల్, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించింది. మరో 21 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. వడగాలుల కారణంగా ఎండల తీవ్రత మరింత అధికంగా ఉండే అవకాశముందని తెలిపింది.




గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2–3 డిగ్రీలు ఎక్కువగా ఉండే వీలుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.
చాలా జిల్లాల్లో రాత్రిపూట వేడి వాతావరణం మరింత ఎక్కువగా ఉండనుందని తెలిపింది. ఉత్తర, దక్షిణ ఉపరితల ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ కేంద్రం తెలిపింది. శుక్ర, శనివారాల్లో కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే వీలుందని పేర్కొంది. గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశముందని వెల్లడించింది.

# ఓవర్ స్పీడ్‌తో లారీ కిందికి దూసుకెళ్లిన బైక్... సీసీ కెమెరాలో వీడియో రికార్డ్

**హైదరాబాద్ – ప్రజాజ్వాల ప్రతినిధి**
స్పీడ్ థ్రిల్స్.. బట్ కిల్స్ అని పోలీసులు అడుగడుగునా హెచ్చరికల బోర్డులు పెట్టినా ఆ యువకులు చెవిమీద పేను పారనట్లుగా ప్రవర్తించారు. ఫలితంగా ప్రాణాపాయంతో ఆస్పత్రిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ ఘటన జనగాం జిల్లాలో జరిగింది. జిల్లాలో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఎదురుగా వస్తున్న... స్పీడ్ థ్రిల్స్.. బట్ కిల్స్ అని పోలీసులు అడుగడుగునా హెచ్చరికల బోర్డులు పెట్టినా ఆ యువకులు చెవిమీద పేను పారనట్లుగా ప్రవర్తించారు. ఫలితంగా ప్రాణాపాయంతో ఆస్పత్రిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ ఘటన జనగాం జిల్లాలో జరిగింది. జిల్లాలో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఎదురుగా వస్తున్న లారీని ఢీ కొట్టిన ద్విచక్ర వాహనం. ఈ ఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. జనగామ నుండి సిద్దిపేట వైపు వెళున్న లారీని ఎదురుగా వెళ్లి ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో లారీ టైర్ కిందికి ముగ్గురు యువకులు దూసుకెళ్లారు. దీంతో ఆ యువకులు తీవ్ర గాయాలయ్యాయి. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని స్థానికులు జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన స్థానికంగా సీసీ ఫుటేజ్ లో రికార్డ్ కావడంతో స్థానికంగా వైరల్‌గా మారింది. సీసీ వీడియో ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# నారీ నారీ నడుమ మురారీ.. ఒకే వేదికపై ఇద్దరిని మనువాడిన యువకుడు.. ఎక్కడో తెలుసా!

**హైదరాబాద్ – ప్రజాజ్వాల ప్రతినిధి**



ఒక్కరికే గతిలేదురా సామి అంటే మనోడు ఏకంగా ఒకే సారి ఇద్దరిని పెళ్లి చేసుకున్నాడు. ప్రస్తుత రోజుల్లో పెళ్లి చేసుకుందాం అంటే అమ్మాయిలే దొరకట్లేదు.. దొరికినా చేసుకోబోయే వాడికి బాగా ఆస్తి అయినా ఉండాలి పెద్ద ఉద్యోగం అయినా ఉండాలి. ఇలాంటి తరుణంలో కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఓ యువకుడు.. ఒకే కల్యాణ వేదికపై ఇద్దరు యువతులను పెళ్లి చేసుకున్నాడు. వారిద్దరితో కలిసి ఏడడుగులూ నడిచాడు. ప్రస్తుతం ఈ పెళ్లికి సంబంధించిన ఫోటోలో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఒకే పెళ్లి మండపంలో ఇద్దరు అమ్మాయిల మెడలో తాళి కట్టి వార్తల్లో కెక్కిన కొమురంభీం జిల్లా కు చెందిన సూర్యదేవ్ వార్త గుర్తుంది కదా.. అంతా ఈజీగా ఎలా మర్చిపోతామంటారా.. సేమ్ టూ సేమ్ సూర్యదేవ్ స్టైల్ లోనే ఇద్దరు యువతులను ప్రేమించి పెద్దలను ఒప్పించి.. ఒకే పెళ్లి మండపంలో ఇద్దరి మెడలో ఆరుముళ్లేసి భళా అనిపించుకున్నాడు మరో యువకుడు. ఇళ్లంతా పందిరేసి వేలాది మంది బంధువులను ఆహ్వానించి బాండ్ రాసిచ్చి మరీ ఇద్దరు యువతులను మనువాడాడు ఆదివాసీ యువకుడు. శుభలేఖలోనూ ఆ ఇద్దరు యువతులను పెళ్లి చేసుకుంటున్నట్లు ఒకే కార్డ్‌పై ముద్రించి బంధువులను భారీగా ఆహ్వానించాడు. రెండు వేల మంది అతిథుల సాక్షిగా ఆ ఇద్దరి యువతుల మెడలో మూడు ముళ్లు.. స్వారీ ఆరు ముళ్లేసి ఇద్దరు భార్యల ముద్దుల మొగుడిగా మారాడు ఆత్రం చత్రుషావ్ అనే యువకుడు. ఈ విచిత్ర పెళ్లితంతు కొమురంభీం ఆసిపాబాద్ జిల్లా జైనూర్ మండలం అడ్డెసార ఆదివాసీ గ్రామంలో చోటు చేసుకుంది. అడ్డెసార పూనగూడకు చెందిన జంగుబాయి, ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలం సాంగ్వీ గ్రామానికి చెందిన సోన్ దేవి అనే యువతులను ఒకేసారి ప్రేమించి పెద్దల సమక్షంలో పెళ్లి చేసుకున్నాడు ఆత్రం చత్రుషావ్. వీళ్ల మధ్య నాలుగేళ్ల కిందట చిగురించిన ప్రేమ ఆరు ముళ్లతో ముగ్గురిని ఒక్కటి చేసింది. అలా అని ఆ ఇద్దరు యువతులు అక్కా చెల్లెల్లో.. స్నేహితులో కాదు.. ఇద్దరు వేరు వేరు గ్రామాలకు చెందిన యువతులు. ఆ ఇద్దరి యువతుల ఆలోచన విధానం కూడా వేరే.. అయినా ఆ ఇద్దరిని ఒప్పించి ఆ ఇరువురు యువతుల కుటుంబాలను మెప్పించి ఈ ప్రేమ పెళ్లి చేసుకున్నాడు యువకుడు చత్రుషావ్. ఒక్క అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకోవడమే గగనంగా మారిన ఈ రోజుల్లో ఇద్దర్ని ప్రేమించి.. ఒకే పెళ్లి మండపంలో ఒకే సమయంలో మనువాడడం సూపర్ అంటున్నారు.

# విద్యుత్ కనెక్షన్ కోసం లంచం..! రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ




హైదరాబాద్ – ప్రజాజ్వాల ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో అధికారుల లంచగొండులు పెరిగిపోతున్నాయి. ఏసీబీ తరచూ దాడులు చేస్తున్నప్పటికీ, అవినీతి తగ్గడం లేదు. వనపర్తిలో విద్యుత్ శాఖ అధికారి కొండన్న రూ.10,000 లంచంతో ఏసీబీకి చిక్కుకున్నాడు. గతంలో కూడా ఇదే విద్యుత్ కార్యాలయంలో అవినీతి కేసులు నమోదయ్యాయి. ఈ సంఘటనలు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలకు దారితీస్తున్నాయి. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో అధికారుల లంచాలకు అడ్డు అదుపు లేకుండా పోతోంది. ఏసీబీ అధికారులు తరచూ దాడులు చేసి లంచగొండులను పట్టుకుంటున్నా మిగిలిన అధికారుల్లో ఎలాంటి మార్పు కనిపించడం లేదు. వనపర్తి జిల్లాలో అయితే విద్యుత్ శాఖ అధికారుల లంచాలు మరింత ఆందోళన గురిచేస్తున్నాయి. ఏడాది గడవకముందే అదే విద్యుత్ ఆఫీస్ లో మరో అవినీతి అధికారి పట్టుబడటం కలకలం రేపుతోంది. వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపూర్ మండలం ఎలక్ట్రికల్ ఏఈ కొండన్న రూ.10 వేలు లంచం తీసుకొని ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుపడ్డాడు. నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన వ్యాపారి వనపర్తి జిల్లా ఖిల్లాఘనపూర్ మండలం మల్కాపూర్ గ్రామ శివారులో తిరుమల ఆగ్రో ఇండస్ట్రీస్ పేరుతో రైస్ మిల్ నిర్మాణం చేపట్టారు. రైస్ మిల్‌కు విద్యుత్ సరఫరా కోసం %ు+్రూణజూ%కు డీడీ చెల్లించారు. విద్యుత్ శాఖ అధికారులు టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులను మహబూబ్ నగర్ కు చెందిన కాంట్రాక్టర్ సలీం అనే వ్యక్తికి అప్పగించారు. దీంతో సలీం 160 %ఖు% పనులను పూర్తి చేశాడు. విద్యుత్ కనెక్షన్ అప్రూవల్ ఇవ్వాల్సిందిగా ఏఈ కొండన్నను కోరగా.. ఇందుకోసం తనకు కొంత నగదును ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీంతో ఐదు నెలల క్రితం రూ.30 వేల రూపాయలు కొండన్నకు ఇచ్చాడు సలీం. అయితే మరో రూ.20 వేలు కావాలని ఏఈ కొండన్న కాంట్రాక్టర్ సలీంను డిమాండ్ చేశాడు. దీంతో విసుగు చెందిన కాంట్రాక్టర్ మహబూబ్ నగర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఏఈ కొండన్నకు రూ.10 వేలు అందించే క్రమంలో ఏసీబీ అధికారులు దాడులు చేశారు. ఏఈ కొండన్న ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని అదుపులోకి తీసుకున్నారు ఏసీబీ అధికారులు. గతేడాది మే 31వ తేదీన ఇదే జిల్లాలో ఏసీబీ అధికారులు ముగ్గురు విద్యుత్ శాఖ అధికారులను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఘటన అనంతరం కార్యాలయంలో లంచాలకు వ్యతిరేకంగా వాల్ స్టిక్కర్స్ అంటించి వెళ్ళారు. ఏడాది తిరగకముందే మరో విద్యుత్ శాఖ అధికారి ఏసీబీకి చిక్కడం తీవ్ర కలకలం రేపుతోంది.

# పహల్గామ్ ఉగ్రదాడి ఎఫెక్ట్.. హైదరాబాద్‌లో హై అలర్ట్.. ఆ ప్రాంతాల్లో పోలీసుల తనిఖీలు!



హైదరాబాద్ – ప్రజాజ్వాల ప్రతినిధి

పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో దేశ వ్యాప్తంగా మరిన్ని ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందన్న కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికలతో తెలంగాణ పోలీసులు అప్రమత్తం అయ్యారు. హైదరాబాద్ సహా దేశంలో ఉగ్రవాద ప్రభావిత రాష్ట్రాలు మరింత అప్రమత్తంగా ఉండాలన్న హెచ్చరికలు జారీ చేసిన క్రమంలో ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేకంగా మానిటరింగ్ చేస్తోంది. ఈ క్రమంలో సీఎస్ శాంతికుమారి రాష్ట్ర పోలీస్ యంత్రాంగాన్ని అలర్ట్ చేశారు. జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి దేశాన్ని ఒక్కసారిగా ఉలిక్కపడేలా చేసింది. ఈ ఉగ్రదాడి తర్వాత భారత ప్రభుత్వం అలర్ట్ అయ్యింది. దేశంలో మళ్లీ ఇలాంటి దాడులు జరిగే అవకాశం ఉందని కేంద్ర నిఘావర్గాల దేశంలోని అన్ని రాష్ట్రాలకు హెచ్చరికాలు జారీ చేశాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అలర్ట్ అయ్యింది. రాష్ట్రంలోని పోలీసు శాఖను అప్రమత్తం చేసింది. హైదరాబాద్‌లో ఏప్రిల్ 25, 26 తేదీల్లో భారత్ సమ్మిట్, మే 7 నుంచి మిస్ వరల్డ్–2025 పోటీలు వంటి ప్రతిష్టాత్మకమైన ఈవెంట్లు నిర్వహించనున్న తరుణంలో పోలీస్ శాఖ సెక్యూరిటీ పెంచింది. నగర వ్యాప్తంగా హై అలర్ట్ ప్రకటించింది. దీంతో పాటు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టింది. హైదరాబాద్‌లో నిర్వహించబోయే భారత్ సమ్మిట్ లో జాతీయ, అంతర్జాతీయ రాజకీయ, ఆర్థిక పరమైన అంశాలపై చర్చ జరగనుంది. ఈ సమ్మిట్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సహా వంద దేశాల నుంచి దాదాపు 400 మంది హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇదే కాకుండా ఇక్కడ నిర్వహించబోయే మిస్ వరల్డ్ పోటీలకు దాదాపు 140 దేశాల నుంచి కంటెస్టెంట్స్ హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి. దీంతో ఈ కార్యక్రమాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఏర్పాట్లు చేస్తున్నారు పోలీసులు. ముందస్తు కార్యాచరణ రూపొందించుకొని..హెచ్ఐసీసీ, సైబరాబాద్ పరిసర ప్రాంతాల్లో పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. మరోవైపు ఇంటెలిజెన్స్ హెచ్చరికల నేపథ్యంలో తెలంగాణ డీజీపీ జితేందర్ రాష్ట్ర పోలీసు అధికారులకు కీలక సూచనలు చేశారు. నగరంలో ఇప్పటికే ఉగ్రవాద దాడులు జరిగిన ప్రాంతాల సహా జనాల రద్దీ ఎక్కువగా ఉండే, పర్యాటక ప్రాంతాల్లో సెక్యూరిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయా ప్రాంతాల్లో ఎవరైనా అనుమానంగా కనిపిస్తే అదుపులోకి తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో పోలీసులు గురువారం రాత్రి నుంచి రంగంలోకి దిగనున్నారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిసర ప్రాంతాలను ఇప్పటికే తమ ఆధీనంలోకి తీసుకోనున్నారు. హైటెక్ సిటీ సహా విదేశీయులు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో స్థానిక పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు.

# ఈ రాళ్లను కదిలిస్తే సరిగమలు పాడతాయ్.. ఎక్కడో తెల్సా

హైదరాబాద్ – ప్రజాజ్వాల ప్రతినిధి

సంగీతానికి రాళ్లు కరుగుతాయన్న సామెత విన్నాం. రాళ్లు కరుగుతాయో లేదో తెలియదు కానీ ఇక్కడి రాళు మాత్రం రాగాలు పలుకుతాయి. ఈ రాళ్ళు స్పర్శ తాకితే స్పందిస్తాయి. ఇక్కడున్న ఒక్కో రాయి ఒక్కో స్వరాన్ని పలికిస్తూ.. సరిగమపదని ధ్వనులతో వినసొంపైన శబ్దాలతో ఆశ్చర్యపరుస్తోంది. సంగీతానికి రాళు కరుగుతాయన్న సామెత విన్నాం. రాళ్లు కరుగుతాయో లేదో తెలియదు కానీ ఇక్కడి రాళ్లు మాత్రం రాగాలు పలుకుతాయి. ఈ రాళ్ళు స్పర్శ తాకితే స్పందిస్తాయి. ఇక్కడున్న ఒక్కో రాయి ఒక్కో స్వరాన్ని పలికిస్తూ.. సరిగమపదని ధ్వనులతో వినసొంపైన శబ్దాలతో ఆశ్చర్యపరుస్తోంది. లయబద్ధంగా తాకితే మరింత రాగాలు పలుకుతోంది. రాగాలు పలికే రాళ్లు ఎక్కడ ఉన్నాయో తెలుసుకోవాలంటే.. ఈ స్టోరీ చదవాల్సిందే. నల్లగొండ జిల్లా చండూరు మండలం అకినేనిగూడెం, అంగడిపేట గ్రామాల మధ్య ఓ గుట్ట ఉంది..మొత్తం ఏడు ఎకరాల విస్తీర్ణంలోని ఈ ప్రాంతం బండ మధ్యలో పెద్ద గుండు ఉంది. దానిని అనుకుని మరో పెద్ద రాయి కూడా ఉంది. ఆ గుండు రాయిని మరో రాయితే కొడితే కంచులా శబ్దం వినిపిస్తోంది. ఆ రాయి నుంచి వచ్చే వివిధ రకాల సంగీత ధ్వనులు అబ్బురపరుస్తాయి. ఒక్కోచోట ఒక్కో రకమైన ధ్వని తరంగాలు మనసు పులకరింప చేస్తాయి. ఈ రాళ్లను రాపిడిచేస్తే చక్కటి వినసొంపైన ధ్వని తరంగాలు సవ్వడి చేస్తాయి. ఓ రాయి గుళ్లో గంట కొట్టినట్లు టంగ్.. టంగ్ మని ప్రతిధ్వనిస్తే మరో రాయి ఇనుప రాడ్డుతో గంట కొట్టినట్లు ధ్వనిస్తుంది. రాయి ప్రాధాన్యం తెలిసిన చుట్టుపక్కల ప్రజలు ఆహ్లాదం కోసం ఇక్కడికి వస్తుంటారు. ఈ గుట్టను స్థానికులు నగారా బండగా పిలుస్తున్నారు.

# ఏంట్రా ఈ ఉన్మాదం.. మగ పిల్లాడు పుట్టడం లేదని ఒకరు.. భార్య పుట్టింటికి వెళ్లిందని మరొకరు..

హైదరాబాద్ – ప్రజాజ్వాల ప్రతినిధి




ఉన్మాదులుగా మారారు.. కట్టుకున్న భార్యలను కడతేర్చారు.. ఇద్దరు వ్యక్తులు తమ భార్యలను పొట్టనపెట్టుకున్న దారుణ ఘటన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కలకలం రేపింది.. ఒక వ్యక్తి.. మగ సంతానం కలగడం లేదని భార్యను చంపగా.. మరొకరు.. తరుచూ గొడవలతో పుట్టింటికి వెళ్లిందని.. భార్యను నడిరోడ్డు పై గొంతు కోసి చంపేశాడు. ఈ వరుస ఘటనలు తెలంగాణలో సంచలనంగా మారాయి.. ఉన్మాదులుగా మారారు.. కట్టుకున్న భార్యలను కడతేర్చారు.. ఇద్దరు వ్యక్తులు తమ భార్యలను పొట్టనపెట్టుకున్న దారుణ ఘటన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కలకలం రేపింది.. ఒక వ్యక్తి.. మగ సంతానం కలగడం లేదని భార్యను చంపగా.. మరొకరు.. తరుచూ గొడవలతో పుట్టింటికి వెళ్లిందని.. భార్యను నడిరోడ్డు పై గొంతు కోసి చంపేశాడు. ఈ వరుస ఘటనలు తెలంగాణలో సంచలనంగా మారాయి.. వివరాల ప్రకారం.. కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం వంజిరిలో దారుణం చోటు చేసుకుంది. భర్త చేతిలో భార్య దారుణ హత్యకు గురైంది. వంజిరి గ్రామానికి చెందిన డోకే జయరాం మొదటి భార్యకు సంతానం కలగకపోవడంతో మగ పిల్లాడు కావాలని రెండో వివాహం చేసుకున్నాడు. రెండో భార్య డోకే బానక్కకు రెండు కాన్పుల్లోను ఇద్దరు ఆడ పిల్లలే జన్మించారు. మగ పిల్లాడి కోసమే నిన్ను వివాహం చేసుకున్నానంటూ నిత్యం భార్య బానక్కతో గొడవ పడేవాడు. మొదటి భార్యను సైతం తీవ్రంగా కొట్టేవాడు. బుధవారం రాత్రి రెండో భార్య భానక్కతో ఇదే విషయంలో గొడవ జరగగా.. ఆ గొడవ కాస్త పెద్దదిగా మారింది. ఈ క్రమంలో క్షణికావేశానికి లోనైనభర్త జయరాం వ్యవసాయానికి ఉపయోగించే పలుగుతో బానక్క తల మీద బలంగా దాడి చేశాడు. ఈ ఘటనలో బానక్క అక్కడిక్కడే కుప్పకూలి మృతి చెందింది. మృతిరాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటన మరువక ముందే ఉమ్మడి ఆదిలాబాద్‌లో మరో భర్త రాక్షసుడిగా మారి తన భార్యను పొట్టనపెట్టుకున్నాడు. వంజరీ ఘటన మాదిరిగానే భార్యపై విచక్షణారహితంగా దాడి చేసి చంపాడు.. ఈ ఘటన ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. గుడిహత్నూర్ కి చెందిన కీర్తికి కొన్నేళ్ల క్రితం ఎల్. మారుతి అనే వ్యక్తితో వివాహం అయింది. కొద్ది రోజులు వీరి సంసారం సాఫీగానే సాగింది. ఈ దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కానీ ఏడాదిగా ఇంట్లో తరచూ గొడవలు జరుగుతుండటం.. భర్త వేధింపులు తాళలేక.. భార్య కీర్తి.. పిల్లలతో కలిసి పుట్టింటికి వచ్చేసింది. నాలుగు రోజులు క్రితం ఈ విషయంపై పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీ సైతం జరిగింది. అప్పటి నుంచి కీర్తి భర్త మారుతి సైతం గుడిహత్నూర్‌లోని అత్తగారి ఇంట్లోనే ఉంటున్నాడు. ఈ రోజు ఉదయం అత్తమామ పనికి వెళ్లిన సమయంలో భార్యభర్తలు కీర్తి మారుతిలు ఇద్దరే ఇంట్లో ఉన్నారు. వీధిలో పబ్లిక్ కుళాయిలో నీళ్లు వస్తుండటంతో తాగునీరు తెస్తానని భార్య బిందె తీసుకుని వీధిలోకి వెళ్లింది. అంతలోనే ఏమైందో ఏమో కానీ ఒక్కసారిగా ఉగ్ర రూపంతో వచ్చిన భర్త మారుతి అంతే కోపంతో భార్య కీర్తి మెడపై పదునైన కత్తితో పబ్లిక్ కుళాయి వద్దే దాడి చేశాడు. అంతే ఊహించని ఘటనతో అంతా ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు. స్థానికులు తేరుకునే లోపే జరగరాని ఘోరం జరిగిపోయింది. రక్తపు మడుగులో పడి ఉన్న కీర్తిని హుటాహుటిన ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించినా లాభం లేకుండా పోయింది. అప్పటికే కీర్తి మృతి చెందినట్టు డాక్టర్లు ధ్రువీకరించారు. కీర్తి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఇచ్చోడ సీఐ భీమేష్, ఎస్సై మహేందర్ ఘటనస్థలాన్ని పరిశీలించారు. భర్త మారుతిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# కర్రెగుట్టలపై రెండు రోజులుగా బాంబుల వర్షం..

## ఛత్తీస్‌గఢ్–తెలంగాణ సరిహద్దులో హై–టెన్షన్!

హైదరాబాద్ – ప్రజాజ్వాల ప్రతినిధి



ఛత్తీస్‌గఢ్–తెలంగాణ సరిహద్దులో టెన్షన్ వాతావరణం కంటిన్యూ అవుతోంది. కర్రెగుట్టలపై రెండు రోజులుగా బాంబుల వర్షం కురిపిస్తున్నాయి కేంద్ర బలగాలు. మావోయిస్టులు పెద్ద సంఖ్యలో ఉన్నారన్న సమాచారంతో హెలికాప్టర్లు, డ్రోన్లతో దాడులు చేస్తున్నారు. బీజాపుర్ అడవుల్లో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు నక్కినట్లు సమాచారం రావడంతో భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. ఛత్తీస్‌గఢ్–తెలంగాణ సరిహద్దులో టెన్షన్ వాతావరణం కంటిన్యూ అవుతోంది. కర్రెగుట్టలపై రెండు రోజులుగా బాంబుల వర్షం కురిపిస్తున్నాయి కేంద్ర బలగాలు. మావోయిస్టులు పెద్ద సంఖ్యలో ఉన్నారన్న సమాచారంతో హెలికాప్టర్లు, డ్రోన్లతో దాడులు చేస్తున్నారు. బీజాపుర్ అడవుల్లో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు నక్కినట్లు సమాచారం రావడంతో భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. దాదాపు 1000 మంది మావోయిస్టులను సుమారు 20వేల మంది భద్రతా సిబ్బంది చుట్టుముట్టినట్లు తెలుస్తోంది. ఈ ఉదయం ధర్మతాళ్లగూడెం అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారు. ఘటనాస్థలంలో భారీగా ఆయుధాలు, మందుగుండు సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది.

బీజాపుర్ జిల్లా ఊసూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోకి వచ్చే కర్రెగుట్టల కేంద్రంగా అగ్రనేతలు, మావోయిస్టులు పెద్ద సంఖ్యలో ఉన్నారనే సమాచారంతో కేంద్ర పారామిలటరీ బలగాల నేతృత్వంలో ఈ ఆపరేషన్ చేపట్టారు. కర్రెగుట్టలలో దాదాపు 1000 మంది మావోయిస్టులు దాగి ఉన్నట్లు సమాచారం. అగ్రనేత హిడ్మా నేతృత్వంలో వీరంతా అక్కడకు చేరినట్లు తెలుస్తోంది. వీరిలో కమాండర్ స్థాయి నేతలు, మావోయిస్టు అగ్ర నాయకులు ఉన్నట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం వచ్చింది. దీంతో ఈ ప్రాంతంలో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టారు. భీమవరంపాడు, పూజారీ కాంకేర్, పామేడు అటవీ ప్రాంతాల్లో కాల్పుల మోత మోగుతోంది. కూంబింగ్ నేపథ్యంలో కర్రెగుట్ట దండకారణ్యంలోని పలు గ్రామాలకు రాకపోకలను నిలిపివేశారు.రెండు రోజులుగా ఈ కూంబింగ్ కొనసాగుతోంది. మందుపాతరలు అమర్చామని ఇప్పటికే మావోయిస్టులు లేఖల ద్వారా ప్రకటించారు. ప్రజలు ఎవరూ అటవీ ప్రాంతంలోకి రావొద్దని హెచ్చరించారు. దీంతో గాలింపు అత్యంత అప్రమత్తంగా కొనసాగుతోంది. బుధవారం(ఏప్రిల్ 23) 3 వేల మందితో కూంబింగ్ చేపట్టగా.. గురువారం(ఏప్రిల్ 24) ఉదయం అదనంగా మరో 2 వేల మందిని రప్పించారు. దీంతో ఈ 5 వేల మంది భద్రతా సిబ్బంది కర్రెగుట్టల అటవీప్రాంతాన్ని చుట్టుముట్టినట్లు తెలుస్తోంది. కర్రెగుట్టల ఏరియాను కలిపే గ్రామాలకు రాకపోకలను సైతం బలగాలు మూసివేశాయి. మరోవైపు మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలంటున్న పౌరహక్కుల నేతలు కాల్పులు తక్షణం ఆపేయాలని డిమాండ్ చేస్తున్నారు. తాజా పరిణామాలతో ఏజెన్సీ గ్రామాల్లో భయానక వాతావరణం నెలకొంది.

# హైదరాబాద్ మెట్రో ఎండీకి హైకోర్టు నోటీసులు!.. ఎందుకో తెలుసా!



హైదరాబాద్ మెట్రోరైలు ఎండీకి తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. హైదరాబాద్ మెట్రోలో బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ చేయడంపై అడ్వకేట్ నాగూర్ బాబు వేసిన పిల్‌పై విచారణ జరిపిన హైకోర్టు ఈ నోటీసులు జారీ చేసింది. మెట్రోలో బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్‌కు సంబంధించిన పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణ వచ్చే సోమవారానికి వాయిదా వేసింది తెలంగాణ హైకోర్టు. తెలంగాణలో బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్‌పై కొన్నాళ్లుగా తీవ్ర దుమారం రేగుతోంది. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ చేసిన సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్స్, సినిమా యాక్టర్‌పై తెలంగాణ ప్రభుత్వం సీరియస్ అయ్యింది. పలువురి యాక్టర్స్‌పై కేసులు కూడా నమోదు చేసింది. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్‌పై స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్‌పై సిట్ విచారణకు ఆదేశించారు. ఈ నేపథ్యంలో మెట్రో రైలు లో బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్‌పై తెలంగాణ హైకోర్టులో పిల్ దాఖలైంది. మెట్రోలో బెట్టింగ్ ప్రమోషన్స్ చేయడంపై అడ్వకేట్ నాగూర్ బాబు ఈ పిల్ దాఖలు చేశారు. అడ్వకేట్ నాగూర్ బాబు దాఖలు చేసిన పిల్‌పై విచారణ తెలంగాణ హైకోర్టు చేపట్టింది. ఈ మేరకు అడ్వకేట్ నాగూర్ బాబు కోర్టుకు తన వాదనలు విపించారు. హైదరాబాద్ మెట్రో రైలు లిమిటెడ్ బోర్డ్ డైరెక్టర్స్ పై సీబీఐ ఎంక్వయిరీ వెయ్యాలని పిల్‌లో పేర్కొన్నారు. రోజుకి 5 లక్షల మంది ప్రయాణించే మెట్రో రైలులో ఐఏఎస్, ఐపీఎస్ లు బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ గా ఎలా ప్రమోషన్ అనుమతిస్తున్నారని ప్రశ్నించారు.హెచ్ఎంఆర్ఎల్ లేదా అనుబంధ సంస్థలు ఇల్లిగల్ బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేయడానికి ఎన్నికోట్లు తీసుకొన్నారో ఈడీ దర్యాప్తు చేయాలని పిటిషనర్ కోరారు. రాష్ట్రంలో తెలంగాణ గేమింగ్ అమండమెంట్ యాక్ట్ 2017, అమల్లో ఉందని అడ్వకేట్ నాగూర్ బాబు కోర్టుకు తెలిపారు.మరోవైపు మెట్రో రైళ్లలో 2022 తర్వాత బెట్టింగ్ యాప్ ప్రకటనలు ప్రదర్శించలేదని హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై కౌంటర్ దాఖలు చేయడానికి సమయం కావాలని కోరారు. ఇరువైపుల వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం విచారణను ఏప్రిల్ 29కి వాయిదా వేసింది. పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు మెట్రో రైలు ఎండీకి నోటీసులు జారీ చేసింది.. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రతి వాదులకు హైకోర్టు ఆదేశి ంచింది. తదుపరి విచారణ వచ్చే సోమవారానికి వాయిదా వేసింది తెలంగాణ హైకోర్టు.

# అక్కా! నువ్వు చల్లగుండాలె.. ఎండలో వీరు చేసే పని చూస్తే సలాం కొట్టాల్సిందే

హైదరాబాద్ – ప్రజాజ్వాల ప్రతినిధి



రోజురోజుకు పెరుగుతున్న వేసవి తాపానికి జనం అల్లాడిపోతున్నారు. వేసవి లో ఎండలకు గొంతు తడారిపోతుంటుంది. రహదారి పై ప్రయాణంతో మరింతగా దాహంతో అల్లాడుత ంటారు. చల్లని నీరు దొరికితే చాలనుకుంటాం.. కానీ ఈ రహదారిపై ప్రయాణించే వాహనదారులకు ఉచితంగా వేసవి తాపాన్ని తగ్గించే పానీయాలు అందుతున్నాయి. చల్లని పానీయాలు ఉచితంగా అందుతున్న రహదారి ఏది..? మండుతున్న ఎండలతో ప్రయాణం చేయాలంటేనే వనికి పోతుంటాం. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రయాణం చేస్తే వేసవి తాపానికి తట్టుకోలేకపోతాం. చల్లని పానీయం గ్లాసు చేతికందితే అప్పటిదాకా అనుభవించిన వేసవితాపం క్షణంలో చల్లార్చవచ్చు. గ్లాసుపైన గ్లాసు కడుపునిండేంత చల్లటి పానీయం దొరికితే అంతటి మహాభాగ్యం ఉంటుందా.? కానీ ఈ రహదారిపై ప్రయాణించే వాహనదారులకు చల్లటి మహాభాగ్యం అందుతోంది. నల్లగొండ జిల్లా మీదుగా అద్దంకి మార్కెట్ పల్లి రహదారి వెళ్తోంది. ఈ రహదారిపై నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. మిర్యాలగూడ మండలం శెట్టి పాలెం వద్ద ఈ హైవేపై గత 30 ఏళ్లుగా వాహనదారులకు ఓ ఫిల్లింగ్ స్టేషన్ సేవలందిస్తోంది. మనం బతుకుతూ ఇతరులకు కొంత సేవ చేయాలి అనే సూత్రాన్ని ఈ స్టేషన్ నిర్వాహకులు అమలు చేస్తున్నారు.

ఎండల్లో ప్రయాణికులు వడదెబ్బకు గురికాకుండా అల్లం, జీలకర్ర వేసిన చల్లని మజ్జిగ ఉచితంగా అందిస్తున్నారు. ఈ పెట్రోల్‌బంక్‌లో వాహన దారులకు, ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. మొక్కుబడిగా కాకుండా రోజుకు 30 కిలోల పెరుగులో జీలకర్ర, అల్లం, పచ్చిమిర్చి, ఉల్లిపాయలు, కొత్తిమీర, పూదీనా కలిపి మజ్జిగ చేసి పెట్రోల్‌బంకులోకి వచ్చిన ప్రతి ఒక్కరికీ పంపిణీ చేస్తున్నారు. ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పంపిణీ చేస్తూ అందరి కడుపులను చల్ల బరుస్తున్నారు. ఇందుకోసం అదనంగా ముగ్గురు సిబ్బందిని కూడా నియమించారు. ఈ రహదారిపై ప్రయాణించే వాహనదారులు ఈ ఫిల్లింగ్ స్టేషన్ కు రాగానే నిర్వాహకులు అందించే చల్లటి మజ్జిగను తాగి వేసవి తాపం నుంచి ఉపశమనం పొందుతున్నారు. ఈ బంక్ నిర్వాహకులు చల్లటి మజ్జిగతో అందరి కడుపులను చల్లబరుస్తున్నారు. ఈ చల్లటి మజ్జిగను వాహనదారులకు కొన్నేళ్లుగా పంపిణీ చేస్తున్నడంతో బంకు నిర్వాకుడికి చల్ల వెంకటేశ్వర్లు అనే పేరు కూడా వచ్చింది. ఈ బంకులో చల్లటి మజ్జిగను తాగిన వాహనదారులు మాత్రం నిర్వాహకులకు ధన్యవాదాలు చెబుతున్నారు. వడదెబ్బ నుండి కాపాడే ప్రయత్నం చేస్తున్నందుకు చేతులెత్తి నమస్కరిస్తున్నారు.

## ముంబై చేతిలో ఓటమి.. ఎస్ఆర్‌హెచ్ ఆటగాళ్లపైకి బాటిల్స్ విసిరేసిన ఫ్యాన్స్! వీడియో వైరల్

ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ పేలవ ప్రదర్శన కొనసాగుతోంది. ముంబై ఇండియన్స్‌తో ఉప్పల్ వేదికగా బుధవారం ఏక పక్షంగా సాగిన మ్యాచ్‌లో స సన్‌రైజర్స్ హైదరాబాద్ 7 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. దీంతో ఆ జట్టు ప్లే ఆఫ్ అవకాశాలు దాదాపు అడుగంటాయి. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా బుధవారం (ఏప్రిల్ 23) ముంబై ఇండియన్స్ తో జరిగిన మ్యాచ్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ ఓటమి పాలైంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 143 పరుగులు మాత్రమే చేసింది. హెన్రీచ్ క్లాసెన్(44 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లతో 71), అభినవ్ మనోహర్(37 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 43) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఆ తర్వాత బ్యాటింగ్ కు దిగిన ముంబై 15.3 ఓవర్లలో కేవలం మూడు వికెట్లు కోల్పోయి టార్గెట్ ను ఛేదించింది. రోహిత్ శర్మ 70 పరుగులతో ముంబైను ఈజీగా గెలిపించాడు. కాగా ఈ ఓటమితో ఎస్ ఆర్ హెచ్ ప్లే ఆఫ్ అవకాశాలు దాదాపు సన్నగిల్లాయి. దీంతో ఆ జట్టు అభిమానులు తీవ్ర నిరాశకు లోనయ్యారు. ఈ క్రమంలోనే ముంబై చేతిలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓటమిని తట్టుకోలేని ఫ్యాన్స్.. ఆటగాళ్లపై వాటర్ బాటిల్స్ విసిరేశారంటూ ఓ వీడియో నెట్టింట తెగ చక్కర్లు కొడుతోంది. ఈ వీడియోను చూసిన వారందరూ ఇది నిజమే అనుకుంటున్నారు. కానీ ఇది ఒక ఫేక్ వీడియో. అనే ఒక ఇన్ స్టా గ్రామ్ యూజర్.. ఈ ఫేక్ వీడియోను షేర్ చేశాడు. సదరు యూజర్ ఆర్‌సీబీ ఫ్యాన్ అయినట్లున్నాడు. అందుకే ఎస్ఆర్ హెచ్ ఆటగాళ్లు, ఫ్యాన్స్ ను రెచ్చగొట్టేలా ఈ ఫేక్ వీడియోను షేర్ చేస్తున్నాడు.ఇది ఫేక్ వీడియో అని, మిస్ లీడింగ్ కంటెంట్ అని ఎక్స్ ఏఐ టూల్ గ్రోక్ కూడా స్పష్టం చేసింది. ఈ ఘటన బుధవారం జరిగిన మ్యాచ్‌లో అసలు జరగలేదని, మైదానంలోకి బాటిల్స్ విసిరేసారనడానికి స్పష్టమైన ఆధారాలు లేవని గ్రోక్ క్లారిటీ ఇచ్చిది. పైగా ఉప్పల్ స్టేడియం రూల్స్ ప్రకారం వాటర్ బాటిల్స్‌ను అనుమతించరని కూడా గ్రోక్ పేర్కొంది.

## కామెంటేటర్లపైనా కనక వర్షమే.. అత్యధిక మొత్తం అందుకుంటోన్న టాప్-10 వ్యాఖ్యాతలు వీరే



ఐపీఎల్ అంటేనే క్యాచ్ రిచ్ లీగ్. ప్లేయర్లతో పాటు సిబ్బంది, కామెంటేటర్లపైనా కనక వర్షం కురుస్తుంది. మరీ ముఖ్యంగా తమ గొంతుతో మ్యాచ్ లను రక్తి కట్టించే కామెంటేటర్లకు కోట్లలోనే జీతాలు అందుతాయి. అలా ఈ ఐపీఎల్- 2025 సీజన్ లో కామెంటేటర్ల జీతాలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం రండి. కామెంటరీ లేకుండా క్రికెట్ మ్యాచ్‌లను అసలు ఊహించలేం. నిజం చెప్పాలంటే మ్యాచ్‌కు ప్రాణం పోసేది కామెంటరీనే. ప్లేయర్లు ఆడిన షాట్లను విశ్లేషిస్తూ.. బౌలర్లు రచించే వ్యూహాలు.. ఇలా ఒక్కటేమిటి.. మ్యాచ్ ఆసాంతం తమ అద్భుతమైన గొంతుతో ఆటను కళ్లకు గట్టినట్లు చూపిస్తుంటారు కామెంటేటర్లు. ప్రస్తుతం జరుగుతోన్న ఐపీఎల్- 2025లో భారత్‌తో పాటు ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, వెస్టిండీస్‌కు చెందిన ఎంతో మంది క్రికెట్ దిగ్గజాలు వ్యాఖ్యాతలుగా అలరిస్తున్నారు. టీమిండియా నుంచి సునిల్ గావస్కర్, అనిల్ కుంబ్లే, రవిశాస్త్రి నుంచి ఆకాశ్ చోప్రా, హర్షా భోగ్లే, ఇయాన్ బిషప్ తదితరులు కామెంటేటర్లుగా ఉన్నారు. మరి.. వీళ్లకు ఇచ్చే పారితోషికం ఎంత? ప్రస్తుతం సీజన్ లో అత్యధిక రెమ్యునరేషన్ తీసుకునే కామెంటేటర్ ఎవరు? అలాగే హిందీ, ఇంగ్లిష్ తో పాటు తెలుగు, తమిళ్ తదితర రీజియన్ లాంగ్వేజుల్లో కామెంట్రీ చేసే సీనియర్, జూనియర్ల జీతాలు ఎలా ఉంటాయో తెలుసుకుందాం రండి. సన్నీనే టాప్ ..ప్రస్తుతం భారత్ లో సునీల్ గావస్కర్ అత్యధికంగా ఇంగ్లిష్ కామెంట్రీకి రూ. 4.17 కోట్ల వరకు పారితోషికం అందుకుంటున్నట్లు తెలుస్తోంది. ఆయన తర్వాత రవి శాస్త్రి, హర్షా భోగ్లే కూడా సుమారు 4 కోట్ల వరకు రెమ్యునరేషన్ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇంగ్లిష్- టాప్ టైర్ కామెంటేటర్లకు రూ. 6- 10 లక్షల రెమ్యునరేషన్ ఉండగా, జూనియర్లకు రూ. 35 వేల చొప్పున ఉంటుది. 2. దీ- టాప్ టైర్ కామెంటేటర్లకు రూ. 6- 10 లక్షలు- జూనియర్లకు రూ. 35 వేల చొప్పున రెమ్యునరేషన్ ఉంటుంది. 3. తెలుగు లేదా తమిళ్ ఇతర ప్రాంతీయ భాషలు- టాప్ టైర్ కామెంటేటర్లకు రూ. 6- 10 లక్షలు- జూనియర్లకు రూ. 35 వేల చొప్పున పారితోషికాలు ఉంటాయి.

## త్రో బౌలింగ్ వేస్తున్నావ్.. పాక్ ప్లేయర్‌ను నిలదీసిన బ్యాటర్.. గ్రౌండ్‌లోనే డిష్యుం డిష్యుం.. వీడియో



పాక్ క్రికెటర్ల గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఆట సంగతి పక్కన పెడితే వారు క్రికేతేతర విషయాలతోనే వార్తల్లో నిలుస్తుంటారు. ప్రత్యర్థులతోనే కాకుండా సొంత జట్ల ప్లేయర్లతోనే గొడవ పడడం వారికి అలవాటే. తాజాగా పాకిస్తాన్ లీగ్ లోనూ ఇద్దరి ఆటగాళ్ల మధ్య తీవ్ర వాగ్యుద్ధం చోటు చేసుకుంది. పాకిస్తాన్ సూపర్ లీగ్ 13వ మ్యాచ్‌లో ఆటగాళ్ల మధ్య తీవ్ర ఘర్షణ జరిగింది . ముల్తాన్ క్రికెట్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో ఇస్లామాబాద్ యునైటెడ్ ముల్తాన్ సుల్తాన్స్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముల్తాన్ సుల్తాన్స్ 20 ఓవర్లలో 168 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఇస్లామాబాద్ యునైటెడ్ జట్టులో కాలిన్ మున్రో అద్భుతమైన బ్యాటింగ్ తో ఆకట్టుకున్నాడు. ఇంతలో, ఇఫ్తికార్ అహ్మద్ బౌలింగ్ చేయడానికి బంతిని అందుకున్నాడు .ఇన్నింగ్స్ 10వ ఓవర్ మూడో బంతిని ఇఫ్తికార్ బ్లాక్‌హోల్‌లోకి వేయగా మున్రో దాన్ని విజయంవంతంగా అడ్డుకున్నాడు. అయితే ఇఫ్తికార్ చక్ (చట్టవిరుద్ధమైన బౌలింగ్ శైలి) చేస్తున్నాడని మున్రో ఆరోపించాడు. నిర్దేశించిన పరిమితికి మించి చేయి వంచుతున్నాడంటూ పాక్ బౌలర్ ను నిలదీశాడు. దీంతో ఒక్కసారిగా సహనం కోల్పోయిన ఇఫ్తికార్ మున్రో వైపు దూసుకెళ్లి ఏదో అన్నాడు. దీనికి మున్రో కూడా ధీటుగానే సమాధానం చెప్పాడు. చకింగ్ చేస్తున్నావని చెప్పడంలో తప్పేముందున్నట్లు ఇఫ్తికార్ ను నిలదీశాడు. మున్రో, ఇఫ్తికార్ ల గొడవ జరుగుతుండగాన మధ్యలో సుల్తాన్స్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ జోక్యం చేసుకున్నాడు. అతను కూడా మున్రోతో వాగ్వాదానికి దిగాడు. దీంతో మైదానంలో కొద్ది సేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పరిస్థితి చేయి దాటిపోతుందని గమనించిన అంపైర్లు జోక్యం చేసుకుని ఆటగాళ్లను సర్ది చెప్పారు.దీంతో పరిస్థితి సద్దు మణిగింది. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కాగా ఇంత జరిగాక కూడా ఇఫ్తికార్ అదే రకంగన బౌలింగ్ కొనసాగించాడు. దీంతో మున్రో చేసేదేమీ లేక బ్యాటింగ్‌ను కొనసాగించాడు. అయితే తన జట్టుకు మంచి శుభారంభం ఇచ్చి ఔటయ్యాడు. ఆండ్రియస్ గౌస్ (80 నాటౌట్) చివరి వరకు క్రీజ్‌లో ఉండి ఇస్లామాబాద్‌ను విజయతీరాలకు చేర్చాడు. ఈ మ్యాచ్‌లో ముల్తాన్ సుల్తాన్స్ నిర్దేశించిన 169 పరుగుల లక్ష్యాన్ని ఇస్లామాబాద్ యునైటెడ్ 17.1 ఓవర్లలోనే ఛేదించి 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

## సిక్సర్ల కింగ్ రికార్డును బద్దలు కొట్టిన హిట్ మ్యాన్! ఇక ముంబైకి అతనొక్కడే రారాజు!



రోహిత్ శర్మ ముంబై తరపున అత్యధిక సిక్సర్లు కొట్టి చరిత్ర సృష్టించాడు. మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ అద్భుతంగా రాణించి 16 ఓవర్లలోనే విజయాన్ని అందుకుంది. ఈ విజయంతో ముంబై ప్లేఆఫ్స్ రేసులో ముందంజ వేసింది. రోహిత్ ఫామ్, బౌలర్ల ప్రదర్శన కలిసిరావడంతో ముంబై మరింత బలమైన జట్టుగా అవతరించింది. టీ20 ఫార్మాట్‌లో ముంబై ఇండియన్స్ తరపున అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాడిగా రోహిత్ శర్మ కొత్త చరిత్ర సృష్టించాడు. జయదేవ్ ఉనద్కట్‌పై ఒక సిక్స్ కొట్టి, తనే ముంబై తరపున అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాడిగా నిలిచాడు. ఇప్పటివరకు రోహిత్ ముంబై తరపున మొత్తం 259 సిక్సర్లు బాదాడు, అందులో ఐపీఎల్‌తో పాటు ఛాంపియన్స్ లీగ్ మ్యాచ్‌లు కూడా ఉన్నాయి. దీంతో అతను గతంలో 258 సిక్సర్లతో అగ్రస్థానంలో ఉన్న కీరన్ పొలార్డ్‌ను అధిగమించాడు. ఈ జాబితాలో సూర్యకుమార్ యాదవ్ 127 సిక్సర్లతో మూడవ స్థానంలో ఉండగా, హార్దిక్ పాండ్యా 115 సిక్సర్లతో నాల్గవ స్థానంలో ఉన్నాడు. ఐదవ స్థానంలో 106 సిక్సర్లతో ఇషాన్ కిషన్ ఉన్నాడు, అయితే ప్రస్తుతం అతను సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున ఆడుతున్నాడు. రోహిత్ శర్మ ఇప్పటివరకు 12,000కి పైగా టీ20 పరుగులు సాధించడంతో పాటు, వరుసగా అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడుతూ, తన ఫామ్‌కి తిరిగి వచ్చినట్టు చూపించాడు. అతని ఫామ్ ముంబై ఇండియన్స్ జట్టును తిరిగి ట్రాక్‌లోకి తీసుకొచ్చింది. ఈ సీజన్‌లో వరుసగా 4 విజయాలు నమోదు చేసిన ముంబై జట్టు, ఇప్పుడు చాలా ప్రమాదకరంగా కనిపిస్తోంది. రోహిత్ శర్మ మాజీ కెప్టెన్‌గా జట్టును నడిపిస్తూ నాలుగో విజయాన్ని కూడా సాధించాలని చూస్తున్నాడు. ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ముంబై జట్టు ఈసారి కూడా ఐపీఎల్ 2025 ప్లేఆఫ్‌ల రేసులో శక్తివంతంగా కనిపిస్తోంది. హైదరాబాద్‌లో జరిగిన మ్యాచ్‌లో ముంబై జట్టు పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. మ్యాచ్ ఆరంభం నుంచే కొత్త బాల్ బౌలర్లు అద్భుత ప్రదర్శన చేశారు. ట్రెంట్ బౌల్ట్ తన నాలుగు వికెట్లతో విజయం పునాది వేసాడు. జట్టు కేవలం 40 పరుగుల లోపే ఐదు కీలక వికెట్లు కోల్పోయింది. ఈ ప్రదర్శనతో ముంబై ఇండియన్స్ పాయింట్ల పట్టికలో వేగంగా పైకి ఎగబాకుతోంది. రోహిత్ శర్మ సాధించిన ఈ రికార్డు, అతని ఫామ్, జట్టు విజయాలు. ఇవన్నీ కలిసి ముంబై ఇండియన్స్‌ను ఐపీఎల్ 2025లో తిరిగి పవర్‌ఫుల్ కంటెండర్‌గా నిలబెట్టాయి. గత ఐపీఎల్ సీజన్‌లో రన్నరప్‌గా నిలిచిన , ఈ సారి దూకుడు విధానాన్ని ఉపయోగించి మ్యాచ్‌లు ఆడటంతో, అనేక సమస్యలకు గురైంది. వాంఖడేలో చేతిలో ఓడిన తర్వాత హోమ్ గ్రౌండ్ అయిన హైదరాబాద్‌లో తిరిగి గెలుపుపై ఆశలు పెట్టుకున్నారు. అయితే, ఆట మొదలైన వెంటనే పరిస్థితులు పూర్తిగా దెబ్బతిన్నట్లు కనిపించాయి. మొదటి 35 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోవడం వారి పతనానికి అద్దం పట్టింది. హెన్రిచ్ క్లాసెన్ మరియు అభినవ్ మనోహర్ లాంటి ఆటగాళ్లు కొన్ని విలువైన పరుగులు చేసినప్పటికీ, మొత్తంగా జట్టు కేవలం 143 పరుగులకే పరిమితమైంది.ఇదే సమయంలో బ్యాటర్లు పూర్తి ఆధిపత్యం చూపిస్తూ, కేవలం 16 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించి విజయం సాధించారు. ఈ ఓటమితో ప్లేఆఫ్స్ రేసులో మరింత వెనుకపడిపోయింది.

## ఐపీఎల్‌లో కామెంటరీ.. కట్ చేస్తే.. పీఎస్ఎల్‌లో ప్లేయర్‌గా.. ఎవరో తెలిస్తే షాక్ అవుతారు



పహెల్గామ్ దాడి జరిగిన రెండు రోజుల తర్వాత ఒక సీనియర్ క్రికెటర్ పాకిస్తాన్ చేరుకున్నాడు. అతను గతంలో ఐపీఎల్ లో అదరగొట్టాడు. అయితే ఈ సీజన్ కోసం జరిగిన వేలంలో ఎవరూ అతనిని తీసుకునేందుకు ఆసక్తి చూపించలేదు. దీంతో కోసం పాకిస్తాన్ లోకి అడుగు పెట్టాడు.జమ్మూ కాశ్మీర్‌లోని పహెల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 28 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన తర్వాత దేశవ్యాప్తంగా ఆగ్రహ జ్వాలలు వెల్లువెత్తుతున్నాయి. ఈ దాడి వెనుక పాకిస్తాన్‌లోని ఉగ్రవాద సంస్థల హస్తం ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇంతలో, న్యూజిలాండ్ దిగ్గజ క్రికెటర్ కేన్ విలియమ్సన్ పాకిస్తాన్ చేరుకున్నాడు. బుధవారం ( ఏప్రిల్ 24) లాహోర్‌లో అడుగు పెట్టాడు. విలియమ్సన్ %ూూా% 2025లో ఆడటానికి పాకిస్తాన్ వెళ్లాడు. ప్రస్తుత సీజన్ కోసం అతను కరాచీ కింగ్స్‌తో జట్టుతో కలవనున్నాడు. అతను గతంలో 2025 లో వ్యాఖ్యాతగా కనిపించాడు. గతంలో అదరగొట్టిన కేన్ మామ ఇప్పుడు పీఎస్ఎస్‌లో సత్తా చాటేందుకు సిద్ధమయ్యాడు. కేన్ విలియమ్సన్ %ూూా% లో అరంగేట్రం చేయనున్నాడు. అతను ఏప్రిల్ 25న క్వెట్టా గ్లాడియేటర్స్‌తో పాకిస్తాన్ లీగ్‌లో తన తొలి మ్యాచ్ ఆడతాడు. కరాచీ కింగ్స్ అతన్ని సప్లిమెంటరీ ప్లేయర్‌గా డ్రాఫ్ట్ చేసింది. నివేదిక ప్రకారం, అతనికి 50 వేల డాలర్లు అంటే రూ.42.70 లక్షలు లభిస్తాయి. ఈ సీజన్‌లో అతను కరాచీ తరపున మొదటి ఐదు మ్యాచ్‌లు ఆడలేకపోయాడు. ఈ సంవత్సరం ప్రారంభంలో, కరాచీ జట్టు కేన్ విలియమ్సన్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. కానీ అతను ఐపీఎల్‌లో కామెంటరీగా ఉన్నాడు. కాబట్టి అతను సీజన్‌లో సగం వరకు కనిపించలేదు. భారతదేశంలో తన ఒప్పందాన్ని పూర్తి చేసిన తర్వాత, అతను ఇప్పుడు ఈ పాకిస్తానీ లీగ్‌లో ఆడనున్నా. 34 ఏళ్ల విలియమ్సన్ తన పాత సహచరుడు డేవిడ్ వార్నర్‌తో కలిసి సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో ఆడనున్నాడు. ఈ సీజన్‌లో కరాచీ జట్టుకు వార్నర్ నాయకత్వం వహిస్తున్నాడు. కేన్ విలియమ్సన్ ఐపీఎల్‌లో మంచి రికార్డు ఉంది. అతను 2015 నుండి 2024 వరకు 10 సీజన్లు ఆడాడు. 2025 మెగా వేలంలో ఎవరూ అతన్ని కొనుగోలు చేయలేదు. దీంతో అతను కామెంట్రీ చేయాలని నిర్ణయించుకున్నాడు..

## ఇది వర్క్ అవుట్ కాలేదు! ఓటమి పై హైదరాబాద్ సారథి కామెంట్స్!



సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఐపీఎల్ 2025లో మరో పరాజయాన్ని ఎదుర్కొంది. ముంబై ఇండియన్స్ చేతిలో ఓడిన తర్వాత కెప్టెన్ పాట్ కమిన్స్ తన జట్టు ప్రదర్శనపై అసంతృప్తి వ్యక్తం చేశాడు. హెన్రిచ్ క్లాసెన్, అభినవ్ మనోహర్ చేసిన భాగస్వామ్యం జట్టును గౌరవప్రదమైన స్కోరు వరకు తీసుకెళ్లినా, బ్యాటింగ్ ఆరంభంలోనే వికెట్లు కోల్పోవడం ఓటమికి దారి తీసింది. ముంబై బౌలింగ్ అద్భుతంగా ఉండటంతో జట్టు ప్లేఆఫ్స్ ఆశలపై నీళ్లు చల్లినట్లైంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు తన పేలవమైన ప్రదర్శనను కొనసాగిస్తోంది. తాజా మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ చేతిలో ఓటమి పాలై టోర్నమెంట్‌లో ఇది వారి ఆరో పరాజయం కావడం గమనార్హం. హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ జట్టు ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన %ా=ు% జట్టు 35/5కి కుప్పకూలిన పరిస్థితిలో హెన్రిచ్ క్లాసెన్ (44 బంతుల్లో 71 పరుగులు), అభినవ్ మనోహర్ (27 బంతుల్లో 43 పరుగులు) లు 99 పరుగుల భాగస్వామ్యంతో జట్టును 143/8 వరకు తీసుకువచ్చారు. ముంబై జట్టుకు 144 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించగా, వారు ఇంకా 5.2 ఓవర్లు మిగిలి ఉండగానే విజయాన్ని అందుకున్నారు. రోహిత్ శర్మ 46 బంతుల్లో 70 పరుగులు చేసి, తన టీ20 కెరీర్‌లో 12,000 పరుగులను పూర్తి చేశాడు. సూర్యకుమార్ యాదవ్ 19 బంతుల్లో 40లి పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు.ఈ ఓటమి తర్వాత కెప్టెన్ పాట్ కమిన్స్ తీవ్రంగా స్పందించాడు. “ఇది వర్క్ అవుట్ కాలేదు%౫% మేము ఏ దశలోనూ ముందుకు సాగలేకపోయాం,” అని చెప్పిన కమిన్స్, పిచ్‌ను అంచనా వేసుకోవడంలో జట్టు విఫలమైందని అంగీకరించాడు. మొదటి మ్యాచ్‌లో 280ం స్కోరు చేసిన తర్వాత అదే పిచ్‌లో పరాజయం ఎదురవ్వడం టీ20 క్రికెట్‌లో సాధారణమేనని చెప్పాడు. టీ20 క్రికెట్ అనేది అంచనా వేయలేని ఆట అని, ఎప్పుడెప్పుడు ఏమి జరుగుతుందో ఎవరికీ తెలియదు అని అన్నాడు. క్లాసెన్, అభినవ్ మనోహర్ గొప్పగా ఆడారు, వాళ్లదే గౌరవప్రదమైన స్కోరుకు కారణం అని కమిన్స్ ప్రశంసించాడు. అయితే, మొదటి 5 వికెట్లు త్వరగా కోల్పోవడంతో జట్టు తేరుకోలేకపోయిందని, ఇన్నింగ్స్‌ను నిలబెట్టేందుకు సరైన వ్యూహాన్ని అనుసరించలేకపోయామని కమిన్స్ అభిప్రాయపడ్డాడు.మ్యాచ్ ప్రారంభానికి ముందు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నప్పటి నుండి, ముంబై మొదటి ఓవర్ నుంచే దూకుడుగా ఆడి విజయం సాధించింది. ముంబై బౌలర్లలో ట్రెంట్ బౌల్ట్ 4 ఓవర్లలో 4/26తో అద్భుత ప్రదర్శన చేశాడు. దీపక్ 2/12, పాండ్యా, బుమ్రా చెరో వికెట్ తీసారు. బ్యాటింగ్‌లో రోహిత్ శర్మ విల్ జాక్స్ (19 బంతుల్లో 22), రోహిత్ సూర్యకుమార్ మధ్య భాగస్వామ్యాలు విజయానికి బలంగా నిలిచాయి. ఈ విజయంతో ముంబై ఐదు విజయాలు, నాలుగు ఓటములతో పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి ఎగబాకింది. మరోవైపు %ా=ు% జట్టు రెండు విజయాలతో, ఆరు ఓటములతో తొమ్మిదో స్థానంలో పడిపోయింది. జట్టు తొలుత సీజన్‌లో దూసుకెళ్లినట్టు కనిపించినా, ప్రస్తుతం వారి ఆట తీరులో స్థిరత్వం కనిపించడం లేదు. పాట్ కమిన్స్ తన నాయకత్వంలో జట్టును ముందుకు నడిపించేందుకు ప్రయత్నిస్తున్నాడు.

# కర్ణాటకలో టెకీల పని గంటల పెంపు ప్రతిపాదన.. వ్యతిరేకిస్తున్న ఉద్యోగ సంఘాలు



బెంగళూరు: ఐటీ రంగంలో పనిచేసే ఉద్యోగుల పని గంటలు పెంచే ప్రతిపాదనపై కర్ణాటక ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ఇందుకోసం కర్ణాటక షాప్స్ అండ్ కమర్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్, 1961లో కొన్ని మార్పులు చేయాల్సిఉంటుంది. ఈ ప్రతిపా దనపై ట్రేడ్ యూనియన్ల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈమేరకు కర్ణాటక స్టేట్ ఐటీ/ ఐటీ ఆధారిత సేవలు అందించే ఉద్యోగుల సంఘం (కేఐటీయూ) ప్రతినిధులు కార్మిక శాఖ మంత్రి సంతోష్‌లాడ్‌ను కలిసి తమ వ్యతిరేకతను తెలియజేశారు. ప్రతిపాదనల ప్రకారం ఐటీ/ఐటీఈఎస్/ బీపీఓ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులు రోజులో 12 గంటలకు మించి పని చేసేందుకు కొత్త బిల్లు అనుమతిస్తుంది. రోజులో గరిష్ఠంగా 14 గంటల చొప్పున పని చేయడానికి వీలు కల్పిస్తుంది. ప్రస్తుతం ఓవర్‌టైమ్‌తో కలిపి గరిష్ఠంగా 10 గంటలు మాత్రమే పని చేయించేందుకు అనుమతి ఉంది. అయితే, వరుసగా మూడు నెలల్లో ఉద్యోగి చేత 125 గంటలకు మించి అదనపు గంటలు పని చేయించుకోకూడదన్నది ఇందులోని మరో కీలక అంశం. పని గంటల పెంపునకు సంబంధించిన ప్రతిపాదనలు వచ్చాయని, దీనిపై చర్చలు ఇంకా నడుస్తున్నాయని కార్మిక శాఖ మంత్రి 'ది హిందూ'తో పేర్కొన్నారు. దీనిపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. ఈ ప్రతిపాదనను ఉద్యోగ సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఉద్యోగి రోజులో గరిష్ఠంగా ఎన్ని గంటలు పని చేయాలనే దానిపై కటాఫ్ అంటూ ఏదీ లేదని కేఐటీయూ ప్రతినిధి ఒకరు పేర్కొన్నారు. 125 గంటల గరిష్ఠ పరిమితి వల్ల కంపెనీలు ఉద్యోగులతో తమకు కావాల్సిన రోజులు/ వారాల్లో నిర్దిష్ట పరిమితికి లోబడి పని చేయించుకునే అవకాశం ఉందని చెప్పారు. ప్రస్తుతం వారంలో 48 గంటలకు మించి పని చేయించకూడదని కార్మిక చట్టాలు చెబుతున్నాయన్నారు. పని గంటల పెంపు వల్ల ఉద్యోగులు మరింత మానసిక, శారీరక ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉందన్న ఆందోళన వ్యక్తంచేశారు. అయితే, విస్తృత స్థాయిలో సమావేశం ఏర్పాటుచేస్తామని కార్మిక శాఖ మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు.




## మా ఐటీ సేవలను మెరుగుపరచండి మహాప్రభో!.. కేంద్రానికి ఈపీఎఫ్‌వో ఆఫీసర్ల వినతి




దిల్లీ: ఉద్యోగుల భవిష్య నిధి సంస్థకు చెందిన వెబ్‌సైట్లో నిత్యం సమస్యలు వెంటాడుతూనే ఉంటాయి. సాంకేతిక అవరోధాల కారణంగా నిత్యం యూజర్ల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తుతూనే ఉన్నాయి. ఇదే అంశంపై తాజాగా ఈపీఎఫ్‌వో ఆఫీసర్ల అసోసియేషన్ కేంద్రానికి లేఖ రాసింది. ఈపీఎఫ్‌వో ఐటీ మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని కోరింది. ఈ వ్యహారంలో కార్మిక శాఖ మంత్రి జోక్యం చేసుకోవాలంటూ ఇటీవల కార్మిక శాఖకు ఓ లేఖ రాసింది. ఈపీఎఫ్ ఐటీ వ్యవస్థలో సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్, ఐటీ మ్యాన్ పవర్‌ను అప్‌గ్రేడ్ చేయాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రికి రాసిన లేఖలో అసోసియేషన్ కోరింది. ఐటీ వ్యవస్థలో లోపాల మూలంగా ఇటు ఈపీఎఫ్ సభ్యులతో పాటు అటు ఈపీఎఫ్ సేవలపైనా తీవ్ర ప్రభావం పడుతోందని పేర్కొంది. ఇటీవల కాలంలో ఈ సమస్య మరింత తీవ్రంగా మారిందని, రోజువారీ కార్యకలాపాలు కొనసాగించడం కూడా కష్టంగా మారిందని తెలిపింది. మరీ ముఖ్యంగా ఈపీఎఫ్‌వో సేవలకు పునాదిలా భావించే అప్లికేషన్ సాఫ్ట్‌వేర్ ఇటీవల కాలంలో తరచూ మొరాయిస్తోందని అసోసియేషన్ కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లింది. చందాదారులు క్లెయిమ్‌లను ఈ వేదికగానే తమ ప్రాంతీయ కార్యాలయాలు పరిష్కరిస్తుంటాయని, గత కొన్ని వారాలుగా ఈ అప్లికేషన్‌లో పరిస్థితి మరింత దిగజారిందని తెలిపింది. నెమ్మదిగా పనిచేయడమే కాకుండా.. ఒక్కోసారి పూర్తిగా లాగౌట్ అయిపోతూ ఉంటుందని తెలిపాయి. ఈ అప్లికేషన్ సాఫ్ట్‌వేర్‌కు సమగ్ర ప్రక్షాళన అవసరం అని ఆఫీసర్ల సంఘం అభిప్రాయపడింది. చాలాకాలంగా ఈ డిమాండ్ ఉన్నా.. ఎప్పటికప్పుడు ఈ అంశం వాయిదా పడుతోందని గుర్తుచేసింది. ఓ వైపు ఐటీ శాఖ అత్యాధునిక టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ ఉండగా.. ఈపీఎఫ్‌వో మాత్రం ఈ విషయంలో చాలా వెనుకంజలో ఉందని పేర్కొంది.


## హెచ్‌డీఎస్ బ్యాంక్ లాభం ?16474 కోట్లు.. కోటక్ బ్యాంక్ లాభం 79% జంప్




ముంబయి: ప్రైవేటు రంగానికి చెందిన బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. జూన్ 30తో ముగిసిన త్రైమాసికంలో 33.17 శాతం వృద్ధితో రూ.16,674.85 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గతేడాది ఇదే సమయంలో నికర లాభం రూ.12,370 కోట్లుగా ఉంది. స్టాండలోన్ పద్ధతిలో రూ.16,174 కోట్ల లాభాన్ని నమోదు చేసినట్లు బ్యాంక్ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. బ్యాంక్ మొత్తం ఆదాయం రూ.57,816 కోట్ల నుంచి రూ.83,701 కోట్లకు పెరిగింది. ప్రొవిజన్లు రూ.2,860కోట్ల నుంచి రూ.2602 కోట్లకు తగ్గాయి. నిరర్ధక ఆస్తులు 1.24 శాతం నుంచి 1.33 శాతానికి పెరిగాయి. కోటక్ 79 శాతం వృద్ధి: ప్రైవేటు రంగానికి చెందిన కోటక్ మహీంద్రా బ్యాంక్ తొలి త్రైమాసికంలో రూ.7448 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గతేడాది రూ.4,150 కోట్లతో పోలిస్తే ఈ మొత్తం 79 శాతం అధికం కావడం గమనార్హం. కోటక్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలో 70 శాతం వాటాల విక్రయం నికర లాభం పెరగడానికి కారణమైంది. స్టాండలోన్ పద్ధతిన నికర లాభం రూ.3452 కోట్ల నుంచి 81 శాతం వృద్ధితో రూ.6250 కోట్లకు పెరిగినట్లు బ్యాంక్ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. యెస్ బ్యాంక్ తొలి త్రైమాసికంలో స్టాండలోన్ పద్ధతిన రూ.502.43 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.342.52 కోట్లతో పోలిస్తే 47 శాతం వృద్ధి నమోదైంది. ప్రభుత్వరంగానికి చెందిన యూనియన్ బ్యాంక్ నికర లాభం 13.7 శాతం వృద్ధితో రూ.3679 కోట్లుగా నమోదైంది. నికర వడ్డీ ఆదాయం 6.5 శాతం పెరిగి రూ.9412 కోట్లుగా ఉంది.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## అందానికి.. బొప్పాయి గింజలు



బొప్పాయి గింజల్లో పుష్కలంగా ఉండే ఎంజైమ్స్ చర్మకణాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. కెరొటిన్ ఉత్పత్తికి తోడ్పడతాయి. చర్మసౌందర్యాన్ని పెంపొందించే ఔషధగుణాలు వీటిలో మెండుగా ఉంటాయి. చెంచా బొప్పాయి గింజలను మిక్సీలో మెత్తగా చేయాలి. ఇందులో చెంచా చొప్పున కొబ్బరినూనె, తేనె, నాలుగైదు చుక్కల విటమిన్ సీ ఆయిల్ కలిపి ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసి 10 నిమిషాలు ఆరనిచ్చి గోరువెచ్చని నీటితో కడిగేయాలి. ఆపై రెండు చుక్కల కొబ్బరినూనెతో ముఖాన్ని మృదువుగా మర్దన చేస్తే చాలు. యాంటీ ఆక్సిడెంట్లు మెండుగా ఉండే ఈ గింజల లేపనం చర్మానికి మాయిశ్చరైజర్‌గా పనిచేసి, మృదుత్వాన్ని అందిస్తుంది. యాంటీ ఏజింగ్, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ముఖంపై గీతలను రానీయవు. కొలాజెన్‌ని పెంచుతాయి. ప్రొటీన్లు, విటమిన్లు సహా ఐరన్, క్యాల్షియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్ వంటి పోషకాలు పుష్కలంగా ఉండటంతో ముఖాన్ని ఆరోగ్యంగా మెరిసేలా చేస్తాయి. వృద్ధాప్యఛాయలను దరి చేరనివ్వవు. వారానికి రెండు మూడుసార్లు వేసే ఈ లేపనంతో మెరు పులీనే ముఖారవిందాన్ని సొంతం చేసుకోవచ్చు. స్క్రబింగ్‌గా. .ముం దుగా రెండు చెంచాల బొప్పాయి గింజలను మిక్సీలో గరుకు మిశ్ర మంగా చేసుకోవాలి.



## టమాటా పొడి ఇలా తయారుచేసుకోండి.. ఏ కూరలో వేసినా టేస్ట్ అదిరిపోతుంది..

**టమాటా పొడి తయారీ విధానం :**

ముందుగా తాజాగా ఉన్న టమాటాలను తీసుకోండి. మరీ పచ్చిగా ఉండకూడదు. అలాగని బాగా పండిపోయిన టమాటాలను ఎంచుకోకండి. మధ్యస్థంగా అంటే కాస్త దోరగా, పండినా మెత్తబడని టమాటాలను తీసుకోండి. టమాటాలను నీళ్లలో వేసి శుభ్రంగా కడిగిన తర్వాత తడిలేకుండా చూసుకోవాలి. శుభ్రమైన బట్టతో ప్రతి టమాటాను జాగ్రత్తగా తుడిచి పొడిగా ఉన్న వస్త్రంపై వేసి తేమ పోయేవరకూ ఆరనివ్వాలి. తడి ఆరిపోయాక టమాటాలను ముక్కలుగా తరిగి ఎండలో ఎండబెట్టాలి. రాత్రవగానే ఇంట్లోనే ఫ్యాన్ గాలికి ఉంచాలి. ఇలా ఈ టమాటా ముక్కలు పూర్తిగా ఒరుగుల్లా ఎండిపోయేవరకూ ఎండలో ఎండబెట్టాలి. టమాటా ముక్కను పట్టుకుని విరిచి చూస్తే మీకే అర్థమవుతుంది. టమాటా ముక్కలు ఎండిపోయాయని నిర్ధారణ అయ్యాక వీటిని మిక్సీ జార్‌లో వేసి మెత్తని పొడిలా అయ్యేవరకూ గ్రైండ్ చేయండి. మిక్సీలో ఉన్న పొడిని ఒక తేమ లేని గాలి చొరబడని గాజు సీసాలోకి తీసుకుని మూత పెట్టండి. కొన్ని నెలలపాటు నిల్వ ఉండగలిగే ఈ టమాటా పొడిని సాధారణ టమాటాల్లాగే అన్ని రకాల వంటకాల్లో ఉపయోగించుకోవచ్చు. టమాటా ధర అధికంగా ఉన్నప్పుడు ఈ పొడి మీకెన్నో విధాలుగా పనికొస్తుంది. ఇంకెందుకాలస్యం వెంటనే మీరు ఈ టమాటా పొడిని ఇంట్లోనే ఈజీగా ప్రిపేర్ చేసుకోండి.

## వేసవిలో నోరూరించే సూపర్ ఫుడ్.. మ్యాంగో శాండ్‌విచ్..

శాండ్‌విచ్ అంటే చాలామందికి చెప్పలేనంత ఇష్టం. ఈజీగా చేసుకుని తినగలిగే టేస్టీ ఫుడ్ ఐటెమ్స్‌లో దీనిదే ముందు వరస. ఎప్పుడూ ఒకేలా కాకుండా ఈ వేసవిలో మ్యాంగోతో శాండ్‌విచ్ ట్రై చేయండి. ఈ తియ్యటి కమ్మటి రుచి అద్భుతంగా ఉంటుంది. వేడి వాతావరణంలో కూల్ కూల్ అనుభూతినిచ్చే మామిడి శాండ్‌విచ్ ఇంట్లోనే ఎలా తయారు చేయాలో తెలుసుకుని ఆస్వాదించండి. వేసవి కాలం రాగానే మనకు మామిడి పండ్లు పుష్కలంగా దొరుకుతాయి. మార్కెట్లో ఎక్కడ చూసినా జ్యూసీ, తియ్యటి మామిడి పండ్లు దర్శనమిస్తాయి. ఈ సీజన్లోనే లభించే మామిడి పండ్లను ఇష్టం కొద్దీ ఎక్కువగా తిన్నా సమస్యలే. అలా కాకుండా మ్యాంగోను వివిధ రూపాల్లో తీసుకుంటే కొత్త రుచితో పాటు కోరినంత తినే అవకాశం దొరుకుతుంది. మండే ఎండల్లో తియ్యటి మామిడి రుచులను ఎల్లవేళలా ఆస్వాదించాలని కోరుకుంటే మీరు మ్యాంగో శాండ్‌విచ్ తప్పక ట్రై చేయాలి. ఈ మామిడి శాండ్‌విచ్ డెజర్ట్ వేసవిలో మిమ్మల్ని చల్లగా చేసి తియ్యటి రుచులు పంచుతుంది. ఫ్రెండ్స్, బంధువులు, అతిథులు ఎవరికైనా దీన్ని వడ్డిస్తే మిమ్మల్ని తప్పకుండా మెచ్చుకుంటారు. మరి, మ్యాంగో శాండ్‌విచ్ సులభంగా ఇంట్లో ఎలా తయారు చేసుకోవచ్చో తెలుసుకుందామా..

**కావాలసిన పదార్థాలు:**

మామిడి ముక్కలు – 10, క్రీమ్/గ్రీక్ పెరుగు – 1 గిన్నె, పొడి చక్కెర – టేబుల్ స్పూన్, మామిడికాయ ప్యూరీ – 1 టేబుల్ స్పూన్, ఏలకుల పొడి – 1/2 స్పూన్

**మ్యాంగో శాండ్‌విచ్ తయారీ విధానం:**

మామిడి శాండ్‌విచ్ తయారు చేయడానికి ముందుగా ఒక గిన్నెలో క్రీమ్/గ్రీక్ పెరుగు, ఏలకుల పొడి, చక్కెర, మామిడి ప్యూరీ వేసి అన్నింటినీ బాగా కలపండి. తర్వాత ఈ మిశ్రమాన్ని చల్లబరచడానికి ఫ్రిజ్‌లో ఉంచండి. అనంతరం బ్రెడ్ ముక్కలను తీసుకొని వాటి గోధుమ రంగు అంచులను కత్తిరించండి. ఫ్రిజ్‌లో పెట్టిన మిశ్రమం చల్లబడిన తర్వాత దాన్ని బ్రెడ్ ముక్కలకు స్పూన్ తో సమానంగా పూయండి. ప్రతి బ్రెడ్ ముక్కపై 4–5 మామిడి ముక్కలను ఉంచండి. వాటిపై ఇతర బ్రెడ్ ముక్కలు ఉంచి శాండ్‌విచ్ లు చేయండి. చివరగా ఈ శాండ్‌విచ్‌లను ఒక గంట పాటు ఫ్రిజ్‌లో ఉంచి చల్లబర్చండి. ఒక గంట ఆగాక తియ్యటి నోరూరించే మ్యాంగో శాండ్‌విచ్‌లు తిని ఎంజాయ్ చేయండి.



## రొమ్ము క్యాన్సర్ బాధితులకి 'తాయ్ చి'




రొమ్ము క్యాన్సర్ మిగతావాటిల్లా కాదు. మహిళల్ని శారీరకంగానే కాదు మానసికంగానూ తీవ్ర కుంగుబాటుకి లోను చేసే మహమ్మారి అది. ముఖ్యంగా క్యాన్సర్ బాధిత రొమ్ముని తొలగించే మాస్టెక్టమీ వాళ్లని తీవ్ర అల్లకల్లోలానికి గురిచేస్తుంది. అందుకే... రొమ్ము క్యాన్సర్ బాధితుల్లో 30 శాతం మందికి తీవ్ర నిద్రలేమి సమస్య ఉంటుందట. ఇది వాళ్ళలో వాపు స్వభావాని న్(ఇన్‌ఫ్లమేషన్) మరింత పెంచి క్యాన్సర్‌ని తిరగబెడు తుందనీ చెబుతున్నారు శాస్త్రవేత్తలు. ఈ నిద్రలేమి సమస్యకి ఇప్పటిదాకా మానసిక చికిత్స (కాంప్రెహెన్సివ్ బిహేవియర్ థెరపీ– సీబీటీ)ని అందిస్తూ వస్తున్నారు వైద్యులు. తాజాగా– దానికి 'తాయ్ చి' అనే చైనా వ్యాయామాన్ని కూడా జతచేస్తే అద్భుతాలే జరుగుతున్నాయంటున్నారు అమెరికా లాస్ ఏంజెలస్‌లోని క్యాలిఫోర్నియా యూనివర్సిటీ(యూసీఎల్‌ఏ) శాస్త్రవేత్తలు. తాయ్ చి... ఓ ధ్యానంలా చిన్నపాటి ఉచ్ఛ్వాసనిశ్వాసాలతో చేతుల్నీ కాళ్ళని లయబద్ధంగా కదిపే ఓ సులువైన వ్యాయామం. యోగాలో ఉన్నపాటి శ్రమ కూడా ఇందులో ఉండదు. అందుకే సుమారు 90 మంది క్యాన్సర్ బాధితులచేత 15 నెలలపాటు ఈ వ్యాయామం చేయించారు. ఆ తర్వాత వాళ్ళని పరిశీలిస్తే ఒక్క నిద్రలేమి సమస్యే కాదు శరీరంలో ఇన్‌ఫ్లమేషన్ కూడా తగ్గినట్టు గమనించారట.



# సూర్య 'రెట్రో'.. ప్రభాస్ మూవీ వల్ల పూజకు ఛాన్స్!

రాధేశ్యామ్‌లో తన రోల్ కు పండించిన ఎమోషన్స్ చూసి రెట్రో సినిమాకు తాను సరిగ్గా సరిపోతానని కార్తీక్ సుబ్బరాజ్ భావించారని పూజ తెలిపింది. కోలీవుడ్ స్టార్ హీరో సూర్య, హీరోయిన్ పూజా హెగ్డే కాంబోలో రూపొందిన రెట్రో మూవీ రిలీజ్ కు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వం వహించిన ఆ సినిమా.. ఇప్పటికే అన్ని పనులు పూర్తి చేసుకుంది. మే 1వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రస్తుతం మేకర్స్ ప్రమోషన్స్ తో ఫుల్ బిజీగా ఉన్నారు. అదే సమయంలో పూజ కూడా ఫుల్ యాక్టివ్ గా ప్రమోషన్స్ లో పాల్గొంటోంది. వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ కీలక విషయాలు షేర్ చేసుకుంటోంది. రీసెంట్ గా రెట్రో మూవీకి గాను ఫస్ట్ టైమ్ మాట్లాడేందుకు రమ్మనప్పుడు మేకప్ లేకుండా కార్తీక్ సుబ్బరాజు రమ్మన్నారని చెప్పిన విషయం తెలిసిందే. అప్పుడెంతో హ్యాపీగా ఫీలయ్యానని చెప్పింది. ఇప్పుడు పూజ షేర్ చేసిన మరో ఇంట్రెస్టింగ్ మ్యాటర్ ప్రస్తుతం వైరల్ గా మారింది. పాన్ ఇండియా స్టార్ హీరోగా నటించిన రాధే శ్యామ్ సినిమాలో పూజ ఫిమేల్ లీడ్ రోల్ పోషించిన విషయం తెలిసిందే. ఆ మూవీలోని తన యాక్టింగ్.. కార్తీక్ సుబ్బరాజ్ కు నచ్చిందని.. ఆ విషయం తెలిసి తాను షాక్ అయ్యానని పూజ తెలిపింది. రాధేశ్యామ్ లో తన రోల్ కు పండించిన ఎమోషన్స్ చూసి రెట్రో సినిమాకు తాను సరిగ్గా సరిపోతానని కార్తీక్ సుబ్బరాజ్ భావించారని పూజ తెలిపింది. అయితే రాధేశ్యామ్ మూవీ.. అనుకున్న స్థాయిలో మెప్పించలేకపోయింది. బాక్సాఫీస్ వద్ద భారీ కలెక్షన్లు రాబట్టలే కపోయింది. కానీ ఆమె యాక్టింగ్.. ఇతర మేకర్స్ పై ముద్ర వేసిందనే చెప్పాలి. కోసం 550 మంది అదే సమయంలో రెట్రో మూవీ పెద్ద ఎగ్జామ్ లాంటిదని తెలిపింది పూజ. యాక్షన్, డ్యాన్స్, ఎమోషన్స్.. అన్నీ కలయికతో ప్రేక్షకులకు భిన్నమైన ఎక్స్పీరియన్స్ ను రెట్రో అందిస్తుందని హామీ ఇచ్చింది. అయితే ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్ ప్రకారం.. పూజ మేకప్ లేకుండా సింపుల్ లుక్ లో సినిమాలో కనిపించనుంది. ఇక రెట్రో మూవీలో తాను చేసిన రోల్.. కెరీర్ లో కొత్త స్టేజ్ ను సూచిస్తుందని పూజా హెగ్డే తెలిపింది. ముఖ్యంగా పీరియాడికల్ మూవీలో పవర్ ఫుల్ రోల్స్ చేయాలని ఉందని తనలోని కోరిక బయటపెట్టింది అమ్మడు. ప్రేక్షకులను ఎంటర్టైన్ చేయడం తన లక్ష్యమంటూ పూజ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట తెగ చక్కర్లు కొడుతున్నాయి.



# సమ్మర్ కంటే ఘాటుగా సుప్రితా గ్లామర్ డోస్

ప్రస్తుతం సుప్రితా షేర్ చేసిన ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఓ వైపు బీచ్, మరోవైపు క్లియర్ స్కై బ్యాక్డ్రాప్‌లో ఆమె లుక్ నెట్టింట్లో హీట్ పెంచుతోంది. తెలుగు ఇండస్ట్రీలో నటిగా మంచి గుర్తింపు అందుకున్న సురేఖవాని సోషల్ మీడియాలో కూడా మంచ్చి ఫ్యాన్ ఫాలోయింగ్ ను సంపాదించుకుంది. ఇక ఆమె కూతురు సుప్రితా ఫ్యాషన్ వరల్డ్ లో డిఫరెంట్ సెలెబ్రిటీగా ఎదిగింది. బిగ్ బాస్ షో ద్వారా గుర్తింపు పొందిన ఈ బ్యూటీ, సోషల్ మీడియా వేదికగా తన అందంతోనే కాదు, ఆత్మవిశ్వాసంతోను విభిన్నంగా నిలుస్తోంది. గ్లామర్ ఫోటో షూట్స్, బోల్డ్ స్టైల్‌తో యూత్‌లో ప్రత్యేకంగా ఫాలోయింగ్ సంపాదించుకుంది. ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి. బీచ్ పూల్‌లో విహరిస్తూ, ఒక చేతిలో కాఫీ, మరోచేతిలో కాక్‌టెయిల్‌తో సన్‌బాత్ తీసుకుంటూ కనిపించింది. గ్లామరస్ డ్రెస్సింగ్, కూల్ గాగుల్స్, నాజూకుగా ఉన్న ఆ లుక్ చూస్తే, ఫ్యాషన్ ఫోటోషూట్‌లకు పోటీగా ఉంటుంది. ఆమె స్టైల్, ఎటిట్యూడ్ కలిసి చూస్తే ఓ సినిమా పోస్టర్‌లా ఫీలవుతుంది. ప్రస్తుతం సుప్రితా షేర్ చేసిన ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఓ వైపు బీచ్, మరోవైపు క్లియర్ స్కై బ్యాక్డ్రాప్‌లో ఆమె లుక్ నెట్టింట్లో హీట్ పెంచుతోంది. ట్రెండీ టాప్ ను హైలైట్ చేస్తూ ఫోటో గ్రేస్‌ను పెంచింది. కామెంట్స్‌లో యూత్ పాజిటివ్ గా పొగిడేస్తున్నారు. 'సూపర్ గ్లామర్', 'బోల్డ్ బ్యూటీ' అంటూ కాంప్లిమెంట్లు కురిపిస్తున్నారు. ఇటీవలి కాలంలో ఫ్యాషన్ ఫోటోషూట్లతో పాటు వెబ్ సిరీస్, స్మాల్ రోల్స్‌లో కనిపిస్తూ తన రేంజ్ పెంచుకుంటూ పోతోంది సుప్రితా. అయితే ఆమె ఫోటో షూట్ మాత్రం ఎప్పుడూ ట్రెండ్‌లో ఉంటుంది. ముఖ్యంగా యూత్‌లో ఆమె ఇమేజ్ గ్లామర్ మాయాజాలంలా మారింది. ఈ మధ్య ఆమె షేర్ చేస్తున్న ప్రతి పోస్టు పెద్ద స్థాయిలో వైరల్ అవుతోంది. ఇక ఈ తాజా బీచ్ ఫోటోషూట్ చూస్తే, ఆమె క్రేజ్ ఎలా పెరిగిందో అర్థమవుతోంది. గ్లామర్, స్టైల్, కంఫిడెన్స్ మిక్స్ చేసిన ఆమె లుక్ అభిమానులను ముగ్ధులను చేస్తోంది. ప్రస్తుతం ఈ ఫోటోలు వైరల్ అవుతుండగా, ఆమె వచ్చే ప్రాజెక్ట్స్ పైన కూడా ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



# ప్రభాస్ హీరోయిన్ పాకిస్తానీ... క్లారిటీ ఇచ్చింది!

ఉగ్రవాదులు కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై కాల్పులు జరపడంను ప్రపంచ దేశాలన్నీ తీవ్రంగా తప్పుబడుతున్నాయి. ఉగ్రవాదులు కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై కాల్పులు జరపడంను ప్రపంచ దేశాలన్నీ తీవ్రంగా తప్పుబడుతున్నాయి. భారత్‌పై జరిగిన ఉగ్ర దాడిని అగ్ర దేశాల అధినేతలు సైతం ఖండించారు. ఇటీవల జరిగిన ఉగ్రదాడితో ఇండియా పాకిస్తాన్ మధ్య అంతరం మరింతగా పెరిగింది. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు ఈ పనికి తెగబడ్డారు అనే విమర్శలు వస్తున్నాయి. మరో వైపు పాకిస్తాన్ ఆ దాడితో తమకు సంబంధం లేదని చెప్పింది. రెండు దేశాల మధ్య శాంతి వాతావరణం కనిపించడం లేదు. రెండు సినిమాల మధ్య మొన్నటి వరకు ఉన్న సంబంధాలు సైతం దెబ్బతిన్నాయి. పాక్ సినిమాలను ఇండియాలో పూర్తిగా బ్యాన్ చేయాలని నిర్ణయించుకున్నారు. ఇదే సమయంలో ప్రభాస్ హీరోగా నటిస్తున్న ఫౌజీ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్న సోషల్ మీడియా స్టార్ ఇమాన్వీ ఒక పాకిస్తానీ ఆర్మీ ఆఫీసర్ కూతురు అనే ప్రచారం జోరుగా సాగుతోంది. చాలా మంది ఇమాన్వీ జాతీయత గురించి ప్రశ్నిస్తున్నారు. ఆమెకు పాకిస్తాన్‌తో సంబంధం ఉందంటూ కొందరు డైరెక్ట్ విమర్శలు చేశారు. ప్రభాస్ సినిమా నుంచి ఆమెను తప్పించాలంటూ కొందరు డిమాండ్ చేయడం మొదలు పెట్టారు. దాంతో ఇమాన్వీ స్పందించింది. తన గురించి సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఇలాంటి ప్రచారం వినాల్సి వచ్చినందుకు బాధగా ఉందని అసహనం వ్యక్తం చేసింది. పౌరసత్వం విషయంలో మీడియాలో జరుగుతున్న ప్రచారం నిజం కాదని తేల్చి చెప్పింది. తన గురించి, తన పౌరసత్వం గురించి వస్తున్న వార్తలను ఖండిస్తూ స్పందించింది. సోషల్ మీడియా ద్వారా సుదీర్ఘ వివరణ ఇచ్చింది. తనపై వస్తున్న ప్రచారంను ఆమె తీవ్రంగా ఖండించింది. ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన నోట్‌లో ఆమె స్పందిస్తూ... పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడి అత్యంత హృదయ విదారకమైన ఘటన. ఈ ఘటనలో చనిపోయిన వారికి నా సంతాపం తెలియజేస్తున్నాను. అమాయకులను చంపేయడం దారుణం అంది. నా గుర్తింపు, నా కుటుంబం గురించి కొందరు తప్పుడు వార్తలను ప్రచురిస్తున్నారు. నా కుటుంబంలో ఎవరికి గతంలో పాకిస్తాన్ సైన్యంతో సంబంధం లేదు, ఇప్పుడు కూడా ఏ ఒక్కరూ పాకిస్తాన్ సైన్యం లో లేరు. అలాంటి వ్యాఖ్యలు చేయడం బాధను కలిగించి ఒదని ఇమాన్వీ అసహనం వ్యక్తం చేసింది. కోసం 550 మంది సోషల్ మీడియాలో ఎవరికి తోచిన విధంగా వారు నా గురించి ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేయడం, నా జాతీయత గురించి మాట్లాడటం ఆవేదన కలిగించింది. ఆన్ లైన్ ద్వారా వచ్చిన విమర్శలకు సమాధానం చెప్పాలనే ఉద్దేశంతో తాను ఈ ప్రకటన చేస్తున్నాను. అబద్దాలను ప్రచారం చేయడం ఇప్పటికి అయినా మానాలి. నా గురించి నన్ను అడిగితేనే ఎక్కువగా తెలుస్తుంది. ఎవరో చెప్పిన విషయాలను పట్టుకుని నన్ను విమర్శించడం, నా జాతీయత గురించి వ్యాఖ్యలు చేయడం, నన్ను పాకిస్తాన్‌కి చెందిన అమ్మాయి అంటూ ట్రోల్ చేయడం ఎంత వరకు కరెక్ట్ అంటూ ఇమాన్వీ తన లేఖలో పేర్కొంది.

# పూరి కొత్త సినిమా... 60 డేస్ ప్లాన్!

పూరి తదుపరి సినిమా తమిళ్ స్టార్ నటుడు విజయ్ సేతుపతితో అని ఇప్పటికే కన్ఫర్మ్ అయింది. డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ చాలా నమ్మకం పెట్టుకుని చేసిన డబుల్ ఇస్మార్ట్ సినిమా బాక్సాఫీస్ వద్ద బొక్క బోర్లా పడింది. డిజాస్టర్‌గా నిలిచిన ఆ సినిమా కంటే ముందు పూరి నుంచి వచ్చిన లైగర్ కూడా నిరాశ పరచిన విషయం తెల్సిందే. ఇస్మార్ట్ శంకర్ తర్వాత పూరి కెరీర్ గాడిలో పడ్డట్లే అనుకుంటే బ్యాక్ టు బ్యాక్ ఫ్లాప్స్ పడ్డాయి. దాంతో పూరి సినీ కెరీర్ పై అనుమానాలు వ్యక్తం అయ్యాయి. ఆయన తిరిగి కోలుకుంటాడా, ఆయన దర్శకత్వంలో నటించేందుకు హీరోలు సిద్ధంగా ఉన్నారా అంటూ పలువురు పలు రకాలుగా కామెంట్స్ చేశారు. పూరి విమర్శలు, ట్రోల్స్ పట్టించుకోకుండా తన పని తాను చేసుకుంటూ తదుపరి సినిమాకు రెడీ అయ్యాడు. పూరి తదుపరి సినిమా తమిళ్ స్టార్ నటుడు విజయ్ సేతుపతితో అని ఇప్పటికే కన్ఫర్మ్ అయింది. బెగ్గర్ అనే విభిన్నమైన టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాలో టబు, రాధిక ఆప్టేలు నటించబోతున్నారు. విజయ్ సేతుపతికి జోడీగా రాధిక ఆప్టే కనిపించబోతుంది. కీలక పాత్రలో టబు కనిపించే అవకాశాలు ఉన్నాయి. మొత్తానికి ఈ సినిమాను సెట్స్ పైకి తీసుకు వెళ్లడానికి ఏర్పాట్లు చకచక జరుగుతున్నాయి. భారీ అంచనాల నడుమ రూపొందబోతున్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్‌కి ఏర్పాట్లు దాదాపుగా పూర్తి అయ్యాయని, షెడ్యూల్ మొదలు పెడితే షూటింగ్ పూర్తి అయ్యే వరకు కంటిన్యూగా చేయబోతున్నట్లు సమాచారం అందుతోంది. సినిమా మొత్తాన్ని రెండు షెడ్యూల్స్‌లో కేవలం 60 డేస్‌లో పూర్తి చేయాలని నిర్ణయించుకున్నారు. సినిమా బడ్జెట్‌ను పరిధిలో పెట్టుకుని, డేట్లు ఎక్కువ తీసుకోకుండా 60 రోజుల్లోనే సినిమాను పూర్తి చేయాలని భావించడం ద్వారా పూరి తన పూర్వ వైభవం కి రావడం ఖాయం అనే అభిప్రాయంను అభిమానులు వ్యక్తం చేస్తున్నారు. కొన్ని సంవత్సరాల క్రితం పూరి తన సినిమాలను మూడు నాలుగు నెలల్లోనే పూర్తి చేసేవాడు. రాజమౌళి వంటి వారు సైతం పూరి స్పీడ్ మేకింగ్ అంటే ఇష్టం అని చెప్పారు. మహేష్ బాబు బిజినెస్‌మెన్ సినిమాను అతి తక్కువ సమయంలో పూర్తి చేసి అరుదైన రికార్డ్‌ను పూరి జగన్నాథ్ అందుకున్న విషయం తెల్సిందే. విజయ్ దేవరకొండ విలక్షణమైన నటనతో మెప్పిస్తున్నాడు. ఈ మధ్య కాలంలో తమిళ్‌తో పాటు తెలుగులోనూ ఈయనకు మంచి పేరు వచ్చింది. అందుకే ఈయన హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో సినిమా అనగానే చాలా మందికి పాజిటివ్ ఒపీనియన్ కలిగింది. బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకోవడం ఖాయం అనే అభిప్రాయం సైతం వ్యక్తం అవుతోంది. మొత్తానికి పూరి అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఈ సినిమా 60 రోజుల్లోనే పూర్తి చేసే అవకాశాలు ఉన్నాయి కనుక విడుదల కూడా మరీ ఎక్కువ దూరం లేకుండా ఇదే ఏడాదిలోనే ఉండే అవకాశాలు ఉన్నాయి. విజయ్ మరో వైపు తమిళనాట పలు సినిమాలు చేస్తున్నాడు. తెలుగు, తమిళ్ భాషల్లో రూపొందుతున్న ఈ సినిమా విజయాన్ని సొంతం చేసుకుంటే పూరి మరి కొన్నాళ్ల పాటు వరుసగా సినిమాలు చేసే అవకాశాలు ఉంటాయి.



# త్రివిక్రమ్‌తో నాని మల్టీస్టారర్.. ఇది మ్యాటర్!



అయితే మల్టీస్టారర్స్ పై రూమర్స్ వస్తూనే ఉంటాయి. ఫలానా ఇద్దరు హీరోలు కలిపి చేస్తే బాగుంటుందని మూవీ లవర్స్ అభిప్రాయపడుతుంటారు. సినీ ఇండస్ట్రీకి ఆ వర్డ్ కు ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. ఒకేసారి సిల్వర్ స్క్రీన్ పై ఒకరు కన్నా ఎక్కువ మంది హీరోలను చూడాలని సినీ ప్రియులు ఎప్పటికప్పుడు తహతహలాడుతుంటారు. అందుకే మల్టీస్టారర్స్ రావాలని ఎప్పుడూ కోరుకుంటారు. ఆ విధంగానే డైరెక్టర్స్ కూడా ముందుకొస్తుంటారు. ఫలానా ఇద్దరు హీరోలు కలిపి చేస్తే బాగుంటుందని మూవీ లవర్స్ అభిప్రాయపడుతుంటారు. కానీ ఇప్పటి వరకు విక్టరీ వెంకటేష్, నేచురల్ స్టార్ నాని కలిసి ఓ సినిమా చేయాలన్న డిమాండ్ పెద్దగా వినపడలేదు. వెంకటేష్, చిరంజీవి కలిసి చేస్తే బాగుంటుందని అంతా అన్నారు. అలాంటిది ఇప్పుడు తాను, వెంకటేష్ కలిసి ఓ మూవీ చేయాల్సిందని, కానీ సెట్ అవ్వలేదని రీసెంట్ గా నాని చెప్పడంతో అంతా షాకయ్యారు. త్రివిక్రమ్ డైరెక్షన్ లో తామిద్దరూ సినిమా చేసేలా ప్రపోజల్ ఉందని, కానీ ఇప్పటి వరకు ఎలాంటి అప్డేట్ లేదని చెప్పారు. దానికి రీజన్ ఏంటో తెలియదని, ఇంకా ఏం చెప్పలేనని అన్నారు. దీంతో ఇప్పుడు ఆ విషయం చర్చనీయాంశంగా మారింది. అయితే గుంటూరు కారం తర్వాత అల్లు అర్జున్ తో త్రివిక్రమ్ సినిమా చేస్తారని అంతా అనుకున్నారు. కానీ కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ ప్రాజెక్ట్ తెరపైకి వచ్చింది. ఆ సమయంలో వెంకటేష్ తో త్రివిక్రమ్ వర్క్ చేస్తారని టాక్ వినిపించింది. కానీ అది రూమర్ గానే మిగిలిపోయింది. అయితే త్రివిక్రమ్.. నాని, వెంకీతో ఆ ప్లాన్ చేశారమోనని ఇప్పుడు కొందరు నెటిజన్లు అనుమానిస్తున్నారు. కానీ నాని మాత్రం తన ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్నారు. ఏదేమైనా వెంకటేష్, నాని కాంబో మాత్రం నెవ్వర్ బిఫోర్ అనే చెప్పాలి. ఇద్దరిలో కామెడీ టైమింగ్ బాగుంటుందని, త్రివిక్రమ్ మార్క్ తోడైతే మూవీ వేరే లెవెల్ అని అంటున్నారు. కచ్చితంగా ఫన్ ఓ రేంజ్ లో ఉంటుందని చెప్పాలి. ఏదేమైనా నాని మాత్రం ఆ ప్రాజెక్ట్ పై ఇంట్రెస్ట్ గా ఉన్నట్లు కనిపిస్తోంది. కానీ త్రివిక్రమ్ ఆలోచన ఏంటో మాత్రం తెలియదు. అయితే నాని ఇప్పుడు శ్రీకాంత్ ఓదెల, సుజీత్ తో సినిమాలు పూర్తి చేయనున్నారు. కాబట్టి వెంకటేష్–నాని మల్టీస్టారర్ ప్లాన్ గురించి తెలిసిన నుంచి.. అది కచ్చితంగా జరిగితే బాగుంటుందని అంతా అనుకుంటున్నారు!

Prajajwala Telugu Daily : Printer, Publisher and Owned by APPIKONDA BHAVANI ,[LATE] A.BHASKAR RAO, Head Office: Vizag, T.S.Branch Office Address: plot no: 204, Road No:7 venus Rocks Heights, Devendra Nagar-Gajularamaram Quthbullapur, Hyderabad- 500055: prajajwalatelangana@gmail.com cell. no. 9700070315, RNI No. APTEL 2010/33400.